


మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 158 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | ఆదివారం 1 జూన్ 2025 | వెల : 2-00



# ఇక గేరు మారుస్తా..

- ఈ నెల 12తో పాలనకు ఏడాది పూర్తి
- అవినీతి లేని వ్యవస్థకు శ్రీకారం చుడుతున్నాం
- అధికారులు పేదల కోసం పనిచేయాల్సిందే
- లంచాలు తీసుకుంటే చూస్తూ ఊరుకోను
- నాది డేగ కన్ను.. ఎవరూ తప్పించుకోలేరు
- ఎవరైనా తప్పు చేస్తే చండశాసనుడినవుతా
- బడులు తెరిచేలోగా 'అమ్మకు వందనం' డబ్బులు
- నాలుగు నెలలకోసారి గ్యాస్ డబ్బులు వేస్తున్నాం
- మహిళలకు ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు
- గత ప్రభుత్వంలో కేంద్ర పథకాల నిధులు పక్కదారి
- ఎన్‌డీఏ ప్రభుత్వం వచ్చాక అన్నీ సరిచేస్తున్నాం
- చెయ్యేరు ప్రజా వేదిక సభలో సీఎం చంద్రబాబు

**స్వర్ణసాగరం అమలాపురం**

అవినీతి లేని వ్యవస్థకు శ్రీకారం చుడుతున్నాం. ప్రభుత్వ అధికారులు లంచాలు తీసుకుంటే చూస్తూ ఊరుకోను. ఈ నెల 12వ తేదీతో ఏడాది పాలన పూర్తిచేసుకుంటున్నాం. ఇకపై గేరు మారుతుంది. ప్రతిరోజూ సమీక్షలు చేస్తున్నా. నిమిషం ఖాళీ లేకుండా పనిచేస్తున్నాను. టెక్నాలజీ వచ్చిన తర్వాత ఎవరూ తోక జాడించడం లేదు. నన్ను మోసం చేయాలంటే కుదరదు. అధికారులు పేదల కోసం పనిచేయాల్సిందే' అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం చెయ్యేరు గ్రామంలో శనివారం మధ్యాహ్నం నిర్వహించిన ప్రజావేదిక సభలో ఆయన ప్రసంగించారు. రానున్న రోజుల్లో భగవంతుడు కరుణిస్తే పింఛన్ల సొమ్మును మరింత పెంచుతామని అన్నారు. 'గత ప్రభుత్వ హయాంలో ఒక నెల పింఛను తీసుకోకపోతే ఎగ్గొట్టేవారు. భర్త చనిపోతే ఆ మరుసటి నెలలో భార్యకు ఇచ్చే స్పౌజ్ పింఛను పథకాన్ని ఇప్పుడు అమలు చేస్తున్నాం. ప్రతినెలా 1వ తేదీన పింఛన్లు అందించే కార్యక్రమాల్లో ఎంపీలు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతి నిధులు పాల్గొంటే ప్రజల కష్టాలు అర్థమవుతాయి. ఈ నెలలో 9,176 మందికి మూడు నెలల పింఛన్లు ఒకేసారి అందించాం. లబ్ధిదారు ఎక్కడికివెళ్లినా 3నెలల పింఛను ఒకేసారి తీసుకోవచ్చు. ఇతర రాష్ట్రాల కంటే మనమే పింఛన్ల సొమ్ము ఎక్కువగా ఇస్తున్నాం. అన్ని రాష్ట్రాల కంటే అధికంగా ఆదాయం వచ్చే మహారాష్ట్రలో ఇచ్చే పింఛను రూ.1,000 మాత్రమే. పొరుగున తెలంగాణలో రూ.2,250 అందిస్తున్నారు. ఎన్‌డీఏ ప్రభుత్వం ద్వారా నేను ఇంటికి పెద్ద కొడుకులా నెలకు రూ.4వేలు చొప్పున ఏడాదికి రూ.48వేలు పింఛను రూపంలో అందిస్తున్నాను. - మిగతా3లో



## టెన్త్ పరీక్షల నిర్వహణలో
# తండ్రీ, కొడుకు ఫెయిల్

- వారి అనాలోచిత నిర్ణయాలతో విద్యార్థులకు తీవ్ర నష్టాలు
- ట్విట్టర్‌లో వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ధ్వజం

**స్వర్ణసాగరం అమరావతి**

టెన్త్ పరీక్షల నిర్వహణలో తండ్రీ, కొడుకులు చంద్రబాబు, లోకేష్ పూర్తిగా ఫెయిల్ అయ్యారని వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్‌రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. వారి అవివేక, అనాలోచిత, పరిణితిలేని నిర్ణయాలతో విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు కష్టాలు ఎదురవుతున్నాయన్నారు. పదో తరగతి మూల్యాంకనంలో జరిగిన తప్పులను వైయస్ జగన్ ట్విట్టర్ వేదికగా తూర్పారబట్టారు. జగన్ ఏమన్నారంటే.. చంద్రబాబు గారూ.. మీరు, మీ కొడుకు విద్యాశాఖ మంత్రి లోకేష్ టెన్త్ పరీక్షల నిర్వహణలో పూర్తిగా ఫెయిల్ అయ్యారు. మీ పాలనలో విద్యారంగం భ్రష్టుపట్టిపోయింది. - మిగతా3లో

## దేశంలో కోవిడ్ కలకలం



- 3,395కు చేరిన యాక్టివ్ కేసులు
- గత 24 గంటల్లో కోవిడ్‌తో నలుగురు మృతి
- యూపీ, ఢిల్లీ, కర్ణాటక కేరళలో ఒక్కొక్కరు మృతి
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో కరోనా కలకలం

## జగన్ ప్రభుత్వంలో రేషన్ సరుకుల
# అక్రమాలపై విచారణ చేశాం



- ఇకపై నెలలో 15 రోజులపాటు రెండు పూటల అందజేస్తాం
- ఇంటింటికీ అందిస్తాం అంటూ గొప్పలు చెప్పారు కానీ ఆచరించలేదు
- ఎంతోమంది పేదలకు ఆ సరుకులు అందక ఇబ్బందులుపడ్డారు
- ఆ వాహనం ఎప్పుడు వస్తుందో తెలియక రోజువారీ పనులు మానుకొని, చిరుద్యోగాలకి సెలవు పెట్టుకోవాల్సి వచ్చేది


**స్వర్ణసాగరం అమరావతి**

చౌకధరల దుకాణాల ద్వారా రేషన్ సరుకుల పంపిణీ చేస్తున్నామని... ఇకపై నెలలో 15 రోజులపాటు రెండు పూటల అందజేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా డిప్యూటీ సీఎంవో కార్యాలయం ట్వీట్ చేసింది. జగన్ ప్రభుత్వంలో పేదలకు ప్రభుత్వం అందించే రేషన్ సరుకుల చౌక ధరల దుకాణాలను మూసేసి, ఇంటింటికీ అందిస్తాం అంటూ గొప్పలు చెప్పారు కానీ ఆచరించలేదని మండిపడ్డారు. రూ.1600 కోట్లతో వాహనాలు కొనుగోలు చేసి, ఇంటింటికీ ఇవ్వడం మానేసి నెలలో ఒకటి నుంచి రెండు రోజులు మాత్రమే జంక్షన్లలో వాహనం నిలిపి ఇచ్చారని పేర్కొన్నారు పవన్ కల్యాణ్. ఎంతోమంది పేదలకు ఆ సరుకులు అందక ఇబ్బందులుపడ్డారని పవన్ కల్యాణ్ తెలిపారు. - మిగతా3లో



## పాక్ చైనాపై ఆధారపడితే..
# భారత్ సొంతంగా నిలదొక్కుకుంది

- ఆపరేషన్ సిందూర్‌లో భారత్‌లో బలోపేతం చేసిన వ్యవస్థలనే ఉపయోగించాం
- 'పాకిస్థాన్ సొంత రక్షణవ్యవస్థలు బలంగా లేకపోవడంతో చైనాపై ఆధారపడింది
- స్పేస్, శాటిలైట్ ఇంటెలిజెన్స్ అందరికీ అందుబాటులో ఉంది.
- ఆ సమయంలో చైనా లేదా విదేశీ శాటిలైట్ చిత్రాలపై దాయాది దేశం ఆధారపడింది



## జాతీయ వీరత్వానికి చిహ్నంగా సింధూరం

- ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు
- ఆపరేషన్ సిందూర్‌ను ఉదహరిస్తూ ఇది భారతీయ మహిళల ధైర్యం, శక్తి, సంకల్పాన్ని ప్రతిబింబిస్తోంది
- దేవుని ఆరాధన, ప్రజల సేవకు దేవి అహల్యాబాయి ఎలాంటి భేదం చూపలేదు
- కాశీలో సేవ చేసే అవకాశం నాకు లభించడం సంతోషకరం

# ప్రపంచ సుందరి థాయ్ సిరి

- సుచాత షుంగ్‌సిరిని వరించిన కిరీటం
- దయాగుణమే అత్యుత్తమం అన్న జవాబుతో విజయం
- 16 ఏళ్లకే రొమ్ము క్యాన్సర్ బారిన.. చికిత్సతో విముక్తి
- అప్పటినుంచి ఆ వ్యాధిపై అవగాహన కార్యక్రమాలు
- థాయ్‌లాండ్‌కు తొలిసారిగా ప్రపంచ సుందరి కిరీటం
- రన్నర్‌పలుగా ఇథియోపియా, పోలాండ్, మార్టెనిక్ సుందరీమణులు.. టాప్-20లో నందినీ గుప్తా




**స్వర్ణసాగరం హైదరాబాద్**

ప్రపంచ సుందరి వేదికపై థాయ్ అందం విరబూసింది. అందానికి ఆత్మ విశ్వాసం తోడుగా ఎదిగిన థాయిలాండ్ సుందరి 'ఓపల్ సుచాత షుంగ్‌సిరి'ని మిస్ వరల్డ్ కిరీటం వరించింది. 16 ఏళ్లకే రొమ్ము క్యాన్సర్ బారినపడి కోలుకున్న ఆమె చేపట్టిన 'ఓపల్ ఫర్ హర్' ప్రాజెక్టు.. 'బ్యూటీ విత్ పర్పస'కు నిదర్శనంగా నిలిచి ఆమెను ప్రపంచ సుందరిని చేసింది. థాయిలాండ్‌కు మిస్ వరల్డ్ కిరీటం దక్కడం ఇదే మొదటిసారి. సుచాత తలపై గత మిస్‌వరల్డ్ క్రిస్టినా పిజ్కోవా కిరీటాన్ని అలంకరించారు. మిస్ వరల్డ్ తొలి రన్నర్‌పగా ఇథియోపియా సుందరి హస్సెట్ దెరెజ్, రెండో రన్నర్‌పగా పోలాండ్ భామ మజా క్లాజ్డా, మూడో రన్నర్‌పగా మార్టెనిక్ సుందరి ఆర్లీ జోకిమ్ నిలిచారు. మిస్ వరల్డ్ పోటీల చివరి అంకమైన గ్రాండ్ ఫినాలేలో ప్రముఖ నటుడు సోనూసూద్ అడిగిన ప్రశ్నకు సుచాత ఇచ్చిన సమాధానం ఆకట్టుకుంది. 'మిస్ వరల్డ్ ప్రయాణంలో వాస్తవాలు, వ్యక్తిగత బాధ్యత గురించి మీరు నేర్చుకున్నదేమిటి?' అన్న ప్రశ్నకు బదులిస్తూ.. "మన వెన్నంటి ఒకరున్నారన్న? ధైర్యమే నిజమైన విజయం. బాల్యంలో తల్లిదండ్రులు మన వెన్నంటి ఉన్నట్టుగానే.. సమస్యల్లో ఉన్నవారికి అండగా నిలబడటం నా బాధ్యతగా భావిస్తా. మన చుట్టుపక్కల ఉన్నవారితో దయాగుణంతో వ్యవహరించడమే ఈ ప్రపంచంలో అత్యుత్తమైన పనిగా విశ్వసిస్తా.." అని సుచాత సమాధానం ఇచ్చారు. ఈ సమాధానం న్యాయనిర్ణేతలను ఆకట్టుకుంది. ఆమెకు 72వ ప్రపంచ సుందరి కిరీటాన్ని అందించింది. థాయిలాండ్‌లోని ఫుకెట్‌లో 2003లో సుచాత జన్మించారు. ఆమె 16 ఏళ్ల వయస్సులోనే రొమ్ము క్యాన్సర్ బారినపడి చికిత్స తీసుకున్నారు. అప్పటినుంచే ఆమె 'ఓపల్ ఫర్ హర్' పేరుతో మహిళల్లో రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇది ఆమెను ప్రపంచ సుందరి పోటీల్లో ఇతరులకు భిన్నంగా నిలిపింది.

- మిగతా3లో



## టెన్త్ పేపర్లు
# ఎత్తుకుపోయిన జగన్

- విలువల గురించి మాట్లాడడమా?
- మూల్యాంకనంలో వ్యత్యాసం 16.8శ
- మీ హయాంలో 17-20 శాతం తేడాలు
- జగన్‌కు మంత్రి లోకేశ్ కౌంటర్

**స్వర్ణసాగరం అమరావతి**

చిన్నప్పుడే టెన్త్ పేపర్లు ఎత్తుకుపోయిన జగన్ నుంచి హుందాతనం ఆశించడం తప్పే అవుతుందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. విద్యార్థుల యూనిఫాం నుంచి చిక్కీల వరకు పార్టీ రంగులు వేసుకుని, సొంత పేర్లు పెట్టుకున్న ఆయన ఇప్పుడు విలువల గురించి మాట్లాడటం ఏంటని ప్రశ్నించారు. . - మిగతా3లో

# జాతీయ వీరత్వానికి చిహ్నంగా సింధూరం

**భోపాల్:** సింధూరం సంప్రదాయకంగా వివాహ బంధానికి చిహ్నమైనప్పటికీ, ఇప్పుడు అది నారీ శక్తి జాతీయ వీరత్వానికి చిహ్నంగా మారిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌ను ఉదహరిస్తూ ఇది భారతీయ మహిళల ధైర్యం, శక్తి, సంకల్పాన్ని ప్రతిబింబిస్తోందని ఆయన చెప్పారు. మధ్యప్రదేశ్ భోపాల్‌లో శనివారం నిర్వహించిన మహిళా శక్తీకరణ మహా సమ్మేళనంలో ప్రధానమంత్రి పాల్గొన్నారు. దేవి అహల్యాబాయి హోల్కర్ 300వ జన్మదినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు.

**పేదలకు సాయం..**

దేవుని ఆరాధన, ప్రజల సేవకు దేవి అహల్యాబాయి ఎలాంటి భేదం చూపలేదని ప్రధాని మోదీ అన్నారు. ఆమె పేదల జీవితాల్లో పురోగతి కోసం అవిశ్రాంతంగా కృషి చేశారని చెప్పారు. కాశీలో సేవ చేసే అవకాశం నాకు లభించడం సంతోషకరమన్నారు. అక్కడే అహల్యాబాయి అభివృద్ధి పనులకు మొదట పునాది వేశారని మోదీ గుర్తు చేసుకున్నారు. ఆమె మహిళలను చేనేత రంగంలో శక్తివంతం చేశారని, నీటి సంరక్షణతో రైతులు ఎక్కువ ఆదాయం పొందేలా సహాయం చేశారని వెల్లడించారు. స్త్రీలకు కూడా ఆస్తి హక్కులు ఉండాలని, భర్తలు అకాల మరణం చెందినా తిరిగి వివాహం చేసుకోవచ్చని అహల్యా ఆ కాలంలో చెప్పారని మోదీ అన్నారు.



**అనేక కుటుంబాలకు**

అహల్యాబాయి గిరిజన సమూహాల కోసం కూడా కృషి చేశారని, వారికి వ్యవసాయ భూములు కేటాయించి అభివృద్ధికి తోడ్పడ్డారని ప్రధాని అన్నారు. జూనాగఢ్ నుంచి కుటుంబాలను మహేశ్వర్‌కు తీసుకొచ్చి, మహేశ్వరీ చీరల తయారీలో నైపుణ్యం నేర్పించారన్నారు. ఇది ఇప్పటికీ అనేక కుటుంబాలకు ఆదాయ వనరుగా ఉందని మోదీ తెలిపారు. అహల్యాబాయి అభివృద్ధి, పురోగతికి చిహ్నమని.. ప్రజలు ఇచ్చిందే మనకు సొంతమని ఆమె చెప్పారని మోదీ ప్రస్తావించారు.

**మహిళల కోసం..**

ప్రస్తుత ప్రభుత్వం నీటి సరఫరా, గ్యాస్ కనెక్షన్, విద్యుత్ సరఫరా, వైద్య సంక్షేమ పథకాల ద్వారా సమాజ పురోగతి కోసం కృషి చేస్తోందన్నారు మోదీ. గతంలో మహిళలు తమ అనారోగ్యాలను దాచుకునేవారు. తమ కుటుంబంపై భారం కాకూడదని భావించేవారు. కానీ, ఇప్పుడు ఆయుష్మాన్ భారత్ యోజన ద్వారా ఐదు లక్షల రూపాయల వరకూ వైద్య సహాయం పొందుతున్నారని మోదీ చెప్పారు. మూడు కోట్ల మహిళలను లఖ్‌పతి దీదీలుగా చేస్తామని మేము వాగ్దానం చేశాం. ఇప్పుడు వేలాది మంది మహిళలు స్వయం సహాయక బృందాలతో అనుసంధానమై ఉన్నారు. భారతదేశం గొప్ప సంస్కృతి కలిగిన దేశం. మన సంప్రదాయంలో సింధూరం నారీ శక్తికి చిహ్నం. శ్రీరాముడిని ఆరాధించడానికి హనుమంతుడు కూడా సింధూరం ఉపయోగించాడని ప్రధాని మోదీ ప్రస్తావించారు.

# పాక్ చైనాపై ఆధారపడితే..
# భారత్ సొంతంగా నిలదొక్కుకుంది

**ఇంటర్నెట్‌డెస్క్:** దేశీయంగా బలోపేతం చేసుకున్న వ్యవస్థలతోనే ఆపరేషన్ సిందూర్ చేపట్టామని సీడీఎస్ అనిల్ చౌహాన్ పేర్కొన్నారు. శనివారం సింగపూర్‌లో నిర్వహించిన ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ స్ట్రాటజిక్ స్టడీస్ వార్షిక శిఖరాగ్ర సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా చౌహాన్ ఆపరేషన్ సిందూర్ గురించి మాట్లాడారు. 'పాకిస్థాన్ సొంత రక్షణవ్యవస్థలు బలంగా లేకపోవడంతో చైనాపై ఆధారపడింది. భారత్ ఆకాశ్ వంటి స్వదేశీ వ్యవస్థలనే ఉపయోగించింది. స్పేస్, శాటిలైట్ ఇంటెలిజెన్స్ అందరికీ అందుబాటులో ఉంది. మేము మా సొంత శాటిలైట్ వనరులతో సమర్థమంతంగా ఉగ్రశిబిరాలపై దాడులు నిర్వహించాం. ఆ సమయంలో చైనా లేదా విదేశీ శాటిలైట్ చిత్రాలపై దాయాది దేశం ఆధారపడింది. వారికి ఏ దేశం నుంచి అవి అందాయో స్పష్టంగా తెలియదు కానీ.. వారి మిత్రదేశాల నుంచే అంది ఉండవచ్చు. వాయు రక్షణ వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నాం.

ఫలించిన భారత్ దౌత్యం.. పాక్ గురించి నిజాలు తెలుసుకున్న కొలంబియా ఆధునిక రక్షణ వ్యవస్థలో సొంతంగా నిలదొక్కుకుంటున్నాం. ఆత్మనిర్భర్ భారత్‌తోనే ఇది సాధ్యమవుతోంది. స్టార్టప్‌లు, ఎంఎస్‌ఎంఈలు, పెద్ద పరిశ్రమలు ఇప్పుడు రక్షణవ్యవస్థలో పెట్టుబడులు పెడుతున్నాయి. ఇదే మా అతిపెద్ద బలం? యుద్ధమంటూ వచ్చినప్పుడు నష్టం జరుగుతుంది. అయితే, నష్ట తీవ్రత కంటే.. ప్రత్యర్థులపై మన స్పందన ఎలా ఉందనేది ముఖ్యం. కేవలం మూడు రోజుల్లోనే సమర్థమంతంగా, పౌరులకు ఎలాంటి నష్టం కలిగించకుండా మేం స్పందించాం' అని చౌహాన్ పేర్కొన్నారు. ఈసందర్భంగా భారత్ దీర్ఘకాల యుద్ధాలను ఎప్పుడూ కోరుకోదని.. అది దేశ అభివృద్ధిని మందగిస్తుందన్నారు. అలాగే రక్షణ రంగంలో ఆటోమేషన్ విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.




**పాక్ ప్రచారం తప్పు..**

ఆరు యుద్ధ విమానాలను కూల్చామంటూ పాక్ చేస్తోన్న ప్రచారం పూర్తిగా తప్పు అని సీడీఎస్ కొట్టిపారేశారు. యుద్ధ విమానాలను నేలకూల్చిన అంశం ముఖ్యం కాదని అంతర్జాతీయ మీడియాతో మాట్లాడారు. అలాగే ఆ విమానాల సంఖ్యను వెల్లడించలేదు.

## రాహుల్ గాంధీ, ప్రియాంకలను చూస్తే...
# మనకు కనిపించని ఆదర్శ నీతి

**న్యూఢిల్లీ :** రాహుల్ గాంధీ, ప్రియాంకా వాద్రా పరిచయం అక్కరలేని పేర్లు. రాహుల్‌గాంధీ ఎప్పటి నుంచో ప్రత్యక్ష రాజకీయాల్లో ఉంటున్నారు. ఇక మొన్నటి వరకు పరోక్ష రాజకీయాలో కీలక పాత్ర పోసించిన ప్రియాంక వాద్రా కూడా ఇప్పుడు ప్రత్యేక రాజకీయాలోఅడుగు పెట్టారు. లోక్‌సభ ఉప ఎన్నికల్లో పోటీచేసి గెలిచారు. భారత రాజకీయాల్లో అత్యంత ప్రముఖ మైన నెహ్రూ-గాంధీ కుటుంబానికి చెందిన సోదరులు. వీరి తాత జవహర్‌లాల్ నెహ్రూ, అమ్మమ్మ ఇందిరా గాంధీ, తండ్రి రాజీవ్ గాంధీ?భారత ప్రధానమంత్రులుగా పనిచేసిన వారసత్వంలో భాగంగా, రాహుల్ మరియు ప్రియాంకా రాజకీయ జీవనం కూడా సమాజ సేవ, నాయకత్వంతో నిండి ఉంది. వీరికి ప్రాంతీయ పార్టీల వారసుల తరహాల్లో అధికార ఆకాంక్ష లేదు. పదవుల కోసం పోటీ కన్నా, ఒకరికోసం ఒకరు నిలబడటం, త్యాగాలు చేయడం ద్వారా ఆదర్శంగా నిలుస్తారురాహుల్ గాంధీ 2004లో అమేథీ నుంచి లోక్‌సభ సభ్యుడిగా రాజకీయ జీవనం ప్రారంభించారు, అదే సమయంలో ప్రియాంకా తన తల్లి సోనియా గాంధీ, సోదరుడి తరఫున ఎన్నికల ప్రచారాల్లో కీలక పాత్ర పోషించారు. 2019లో ప్రియాంకా అధికారికంగా రాజకీయాల్లోకి అడుగుపెట్టి, కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా నియమితులై, ఉత్తర ప్రదేశ్‌లో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేశారు. 2024లో రాహుల్ వయనాడ్ స్థానాన్ని వదులుకోవడంతో, ప్రియాంకా ఆ స్థానం నుంచి లోక్‌సభకు ఎన్నికై, కాంగ్రెస్ పార్టీకి మరో బలమైన స్వరంగా మారారు. ఈ సందర్భంలో రాహుల్, ప్రియాంకా కోసం ప్రచారం చేస్తూ, వయనాడ్‌ను కేరళలో అత్యుత్తమ పర్యాటక కేంద్రంగా మార్చాలని సవాల్ విసిరారు, ఇది వారి సోదర బంధాన్ని మరింత హైలైట్ చేసింది..ప్రాంతీయ పార్టీల్లో పదవులు కూడా వారసత్వంగానే వస్తుంటాయి. కొడుకు, కూతురునే అధినేతలు వారసులుగా ప్రకటించే సంప్రదాయం ఉంది. అలా ఇవ్వని పక్షంలో గొడవలు పార్టీని చీల్చినవారూ ఉన్నారు. కానీ, రాహుల్, ప్రియాంకా మధ్య అధికార ఆధిపత్యం కోసం ఎలాంటి పోటీ లేదు. రాహుల్ 2024 ఎన్నికల్లో రాయ్‌బరేలీ, వయనాడ్ రెండు స్థానాల్లో గెలిచినప్పుడు, వయనాడ్ స్థానాన్ని ప్రియాంకా కోసం



వదిలిపెట్టారు, ఇది వారి నిస్వార్థ స్వభావాన్ని చాటుతుంది. ప్రియాంకా కూడా రాయ్‌బరేలీ, అమేథీలలో తన తల్లి, సోదరుడి కోసం నిరంతరం కృషి చేస్తూ, పార్టీ కార్యకర్తల మధ్య విభేదాలను సమన్వయం చేసేందుకు తన వంతు కృషి చేశారు. వీరి ఈ త్యాగ గుణం, ఒకరి విజయం కోసం మరొకరు వెనక్కి తగ్గడం ద్వారా, రాజకీయాల్లో అరుదైన సోదర బంధానికి ఉదాహరణగా నిలుస్తుంది.రాహుల్, ప్రి యాంకా బంధం కేవలం రాజకీయ సహకారానికే పరిమితం కాదు, ఇది వ్యక్తిగత స్థాయిలో కూడా లోతైన ప్రేమను ప్రతిబింబిస్తుంది. రాహుల్ తన సోదరి కోసం వయనాడ్ స్థానాన్ని వదులుకోవడం, ప్రియాంకా తన సోదరుడి ఎన్నికల ప్రచారాల్లో అండగా నిలవడం, ఈ చర్యలు వారి పరస్పర గౌరవాన్ని, ప్రేమను చాటుతాయి. వారి త్యాగాలు, కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం, సమాజ సేవ కోసం చేసిన కృషి, వారి బంధానికి గుర్తుగా నిలుస్తాయి. మొన్నటి వరకు షర్మిల, ప్రస్తుతం కల్వకుంట్ల కవిత రాజకీయ వారసత్వం కోసం అంతర్గత విషయాలను బయట పెడుతున్నారు. పార్టీలో చిచ్చుర పడుతున్నారు. అయితే వారసత్వ రాజకీయాలపై తరచూ విమర్శలు వచ్చినప్పటికీ, రాహుల్, ప్రియాంకా తమ నాయకత్వంతో ఆ విమర్శలను తిప్పికొడుతున్నారు. అధికార దాహం కంటే, పార్టీ లక్ష్యాలను సమాజ సేవను ప్రాధాన్యతగా భావించే వీరి వైఖరి రాజకీయ నాయకులకు ఆదర్శంగా నిలుస్తుంది. ప్రియాంకా ఉత్తర ప్రదేశ్‌లో మహిళా సాధికారత కోసం "లడ్కీ హూం, లడ్ సక్తీ హూం" ప్రచారం, రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర ద్వారా సామాజిక సామరస్యం కోసం చేసిన కృషి వీరి నీతి ఆధారిత రాజకీయాలకు నిదర్శనం.

### దేశంలో కోవిడ్ కలకలం



**ఢిల్లీ:** దేశంలో మళ్లీ కోవిడ్ కలకలం సృష్టిస్తోంది. క్రమంగా కేసుల సంఖ్య పెరుగుతోంది. 3,395కు యాక్టివ్ కేసులు చేరాయి. గత 24 గంటల్లో కోవిడ్‌తో నలుగురు మృతి చెందారు. యూపీ, ఢిల్లీ, కర్ణాటక కేరళలో ఒక్కొక్కరు మృతి చెందారు. కోవిడ్ నుంచి కోలుకుని 1435 మంది ఆసుపత్రుల నుంచి డిశ్చార్జ్ అయ్యారు. 8 రాష్ట్రాలలో కోవిడ్ కేసుల సంఖ్య పెరుగుతోంది. ఢిల్లీలో 375, గుజరాత్‌లో 265, కర్ణాటకలో 254, కేరళలో 1336, మహారాష్ట్రలో 467, తమిళనాడులో 185, వెస్ట్ బెంగాల్‌లో 205, ఉత్తరప్రదేశ్‌లో 117 కోవిడ్ కేసులు నమోదయ్యాయి. రద్దీ ప్రదేశాల్లో తిరిగేటప్పుడు మాస్కులు ధరించాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో కరోనా కలకలం రేపింది. పాల్వంచ కేటీపీఎస్ కర్మాగారంలో విధులు నిర్వహించే వెంకట్ అనే వ్యక్తి కరోనా వచ్చినట్లు కేటీపీఎస్ హాస్పిటల్ వైద్యులు నిర్ధారించారు. కాగా, ఏపీలో కోవిడ్ కేసులు పెరుగుతున్నా కానీ.. ప్రజలను అప్రమత్తం చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందనే విమర్శలు వస్తున్నాయి. ఏలూరు జిల్లాలో కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. కలెక్టరేట్‌లోని ముగ్గురు ఉద్యోగులకు వైరస్ సోకింది. జలుబు, దగ్గు, జ్వరంతో బాధపడుతున్న ముగ్గురికి కోవిడ్ పరీక్షలు నిర్వహించగా పాజిటిట్‌గా నిర్ధారణ అయినట్లు సమాచారం. అయితే.. ఈ విషయాన్ని గోప్యంగా ఉంచిన అధికారులు.. వైద్యుల సూచన మేరకు ఆ ముగ్గురు ఉద్యోగుల్ని ఐసోలేషన్‌కి పంపించారు. వాట్సాప్ గ్రూపుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న స్థానికులు ఆందోళనకు గురయ్యారు. తమను అప్రమత్తం చేయకుండా అధికారులు ఇలా వ్యవహరించడం ఏంటని మండిపడుతున్నారు. ఏపీలో విశాఖపట్నం, కోనసీమ, పశ్చిమగోదావరి, గుంటూరు.. ఇలా కేసులు వెలుగు చూశాయి. కడపలో కరోనా కేసు వెలుగు చూస్తే.. దానిని అధికారులు దాచిపెట్టే ప్రయత్నం చేయడం తెలిసిందే.

### ఏం భయంలేవు.. మళ్లీ అధికారం మనదే..



**చెన్నై:** 'మదురైలో డీఎంకే సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిద్దాం... 2026 అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి తీరుదాం' అంటూ డీఎంకే కార్యకర్తలకు పార్టీ అధ్యక్షుడు స్టాలిన్ బహిరంగ లేఖ రాశారు. తన సారథ్యంలోని ద్రావిడ మోడల్ ప్రభుత్వ పనితీరుపై ఏదో ఒక విమర్శ చేయాలన్న ధోరణితోనే విపక్షాల వ్యవహారశైలి ఉంది. వచ్చే ఎన్నికల్లో బలమైన డీఎంకే కూటమిని ఎదుర్కోలేక అనేక పార్టీలను కలుపుకుని కూటమిగా ఏర్పడటం లేదా రహస్యంగా సమావేశమై మంతనాలు జరుపుతున్నాయి. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఇందులోభాగంగా మదురైలో పార్టీ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించాలని భావించి, స్థలాన్ని కూడా రాష్ట్ర మంత్రులు కేఎన్ నెహ్రూ, ఏవీ వేలు, తంగం తెన్నరసు పరిశీలించారని, జూన్ ఒకటో తేదీ ఉదయం 9 గంటలకు మదురైలో పార్టీ సర్వసభ్య సమావేశం జరుగుతుందని స్టాలిన్ తెలిపారు.. ఈ సమావేశం విజయవంతమయ్యేలా సర్వసభ్యులతో పాటు పార్టీ నేతల సహాయ సహకారాలందించాలి. 2026లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని పార్టీ శ్రేణులకు స్టాలిన్ పిలుపునిచ్చారు.

## టెన్త్ పేపర్లు ఎత్తుకుపోయిన జగన్ విలువల గురించి మాట్లాడడమా?

-మొదటిపేజీ తరువాయి



పదో తరగతి మూల్యాంకనంపై మాజీ సీఎం జగన్ శనివారం పలు ఆరోపణలు చేసిన నేపథ్యంలో ఎక్స్ ద్వారా ఆయనకు లోకేశ్ కౌంటర్ ఇచ్చారు. "జగన్ ప్రజా జీవితంలో, వ్యక్తిగత జీవితంలోనూ ఫెయిల్ అయ్యారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలను రద్దుచేసిన మీరూ మాట్లాడుతున్నారా?. అధికారంలో ఉన్నప్పుడు టీచర్లను మద్యం షాపుల వద్ద కాపలా పెట్టిన మీరు ఇప్పటికీ వారి పట్ల కక్షపూరితంగానే వ్యవహరిస్తున్నారు. మీరు తీసుకొచ్చిన జీవో 117 వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 12 లక్షల మంది విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలకు వెళ్లిపోయారు. టీచర్లను, విద్యార్థులను సన్నద్ధం చేయకుండానే సీబీఎసఈ తీసుకొచ్చారు. నేను మంత్రి కాగానే వారికి పరీక్ష నిర్వహించగా 90శాతం మంది ఫెయిల్ అయ్యారు. వారి భవిష్యత్తు కోసం సీబీఎసఈని వాయిదా వేశాం. ఐబీ తీసుకొచ్చినట్టు కలలు కంటున్నారు. వాస్తవానికి మీరు తీసుకొచ్చింది ఐబీ సిలబస్ కాదు. ఐబీ అమలుకు రిపోర్ట్ కోసం రూ.5 కోట్లు ఖర్చు చేశారు అంతే. ఇక టోఫెల్ బోధించే టీచర్లు లేకపోయినా టోఫెల్ తెచ్చినట్లు జబ్బలు చరుచుకుంటున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో రూ.4,500 కోట్లు, గుడ్లు, చిక్కీలకు రూ.వెయ్యి కోట్లు బకాయిలు పెట్టిపోయారు. మీ హయాంలో టీచర్ల బదిలీలకు మంత్రి డబ్బులు వసూలు చేశారన్నది బహిరంగ రహస్యం. మీరు భ్రష్టు పట్టించిన విద్యా వ్యవస్థను గాడిన పెట్టేందుకు నిరంతరం శ్రమిస్తున్నా. రాజకీయాలకు అతీతంగా టీచర్ల బదిలీలు చేస్తు న్నాం." అని పేర్కొన్నారు.

**రీకౌంటింగ్ కొత్తది కాదు!**

పదో తరగతి జవాబు పత్రాల రీకౌంటింగ్ అనేది కొత్త విధానం కాదని మంత్రి లోకేశ్ తెలిపారు. "ఈ ఏడాది 45,96,527 జవాబుపత్రాలు మూల్యాంకనం చేశారు. రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ తర్వాత 11,175 పేపర్లలో మాత్రమే వ్యత్యాసం వచ్చింది. ఇందులో మానవ తప్పిదం 0.25శాతం మాత్రమే. బాధ్యులపై చర్యలు కూడా తీసుకున్నాం. అదే జగన్ హయాంలో 2022లో 20శాతం, 2023లో 18శాతం, 2024లో 17శాతం వ్యత్యాసాలు వచ్చాయి." అని లోకేశ్ వ్యాఖ్యానించారు.

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# ఇక గేరు మారుస్తా..



-మొదటిపేజీ తరువాయి

దేశంలోనే ఏడాదికి రూ.34 వేల కోట్లు పింఛన్ల రూపంలో అందిస్తున్న ఏకైక రాష్ట్రం మనదే. 1న సెలవు వస్తే ముందురోజు పింఛన్లు ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదే.' అని సీఎం పేర్కొన్నారు. ఆయన ఇంకా ఏమన్నారంటే...

**మెగా డీఎస్సీ... 3 ఉచిత సిలిండర్లు**

'ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం మెగా డీఎస్సీ ద్వారా 16,347 పోస్టులతో యువతకు ఉద్యోగాలు కల్పించనున్నాం. దీపం పథకం ద్వారా మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నాం. నాలుగు నెలలకోసారి మహిళల అకౌంట్‌కు గ్యాస్ డబ్బులు జమ చేస్తున్నాం. రూ.1,200 కోట్లతో 20వేల కిలోమీటర్ల రోడ్లు వేశాం. భవిష్యత్‌లో మరిన్ని రోడ్లు వేస్తాం. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 203 అన్న క్యాంటీన్లు ఉన్నాయి. అవసరమైతే ఇంకా పెంచుతాం. ఎన్‌డీఏ ప్రభుత్వం వచ్చాక చెత్తపన్ను రద్దు చేశాం. 83లక్షల టన్నుల చెత్తను అక్టోబరు కల్లా తీసి వేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఒకేరోజు అన్ని పంచాయతీల్లో పనులు ప్రారంభించారు. పల్లె వెలుగు కింద రూ.4,500 కోట్లు వెచ్చించి 30వేల పనులకు శ్రీకారం చుట్టాం. గ్రామాల్లో వెలుగులు తీసుకురావడానికి కృషి చేస్తున్నాం.'

**సోలార్ ప్యానెళ్లు పెట్టుకోండి**

ఎస్సీ, ఎస్టీలకు హామీ ఇస్తున్నా.. మీ ఇంటిపైన సోలార్ ప్యానెళ్లు పెట్టుకోండి.. 2కిలోవాట్ల వరకు సోలార్ ప్యానెళ్లు ఉచితంగా అందిస్తాం. బీసీలకు కేంద్రం ఇచ్చే సబ్సిడీకి అదనంగా రూ.20వేల రాయితీ ఇస్తాం. ప్రతి నియోజకవర్గంలో 10వేల ఇళ్లకు సోలార్ పెట్టాలి. ఇలా పెట్టించకపోతే ఎమ్మెల్యేలకు పవర్ కట్ అవుతుంది. కలెక్టర్‌కు కూడా నోటీసులిస్తాం.

**గంజాయి అమ్మినా... వాడినా తాటతీస్తా**

గంజాయి, డ్రగ్స్ వాడకం గత ప్రభుత్వంలో విచ్చలవిడిగా పెరిగిపోయింది. కిరాణా షాపుల్లో కూడా దొరికేది. మా ప్రభుత్వంలో గంజాయి అమ్మినా, వాడినా తాటతీస్తా. గంజాయిపై ఉక్కుపాదం మోపుతాం. నవజాతి శిశువుల కోసం, చిన్న పిల్లల కోసం 11 వస్తువులతో ఎన్టీఆర్ బేబీకిట్లను ప్రవేశపెట్టాం. తల్లికి వందనం కింద స్కూల్ తెరిచే నాటికి ప్రతి విద్యార్థికి రూ.15వేలు అందిస్తాను. మీ ఊరిలో జనాభా బాగా తగ్గిపోతోంది. సంతానం లేకపోతే అందరూ వృద్ధులే ఉంటారు. వాళ్లు కూడా చనిపోతే అసలు మనుషులే ఉండరు. మళ్లీ చెయ్యేరు ఎక్కడ ఉందంటే రికార్డుల్లో వెతుకోవాల్సి వస్తుంది. అందుకే జనాభాను పెంచేందుకు మీరు బాధ్యత తీసుకోవాలి. ఇద్దరి కంటే తక్కువ కాకుండా పిల్లల్ని కనాలి. అన్నదాత సుఖీభవ జూన్ నుంచే ప్రారంభిస్తాం. కేంద్రం అందిస్తున్న పథకాన్ని మూడు విడతల్లో ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటాం. ఇది పేదల కోసం పనిచేసే ప్రభుత్వం. నిరంతరం పేదలకు ఇబ్బందులకు లేకుండా ఏం చేయాలో అన్నీ చేస్తున్నాం. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని ఆగస్టు 15నుంచి కల్పించనున్నాం. సూపర్ సిక్స్ పథకాల్లో ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నా. జస్టిస్ పునయ్య కమిషన్ ఏర్పాటు చేసి దళితులకు న్యాయం చేసిన పార్టీ టీడీపీ. రాజమహేంద్రవరంలో ఓ పాస్టర్ సహజంగా మరణిస్తే రాజకీయం చేస్తున్నారు. గతంలో బాబాయిని చంపి గుండెపోటుతో మరణించిన్నట్లు చిత్రీకరించారు. ఇప్పుడూ అదే చేయాలని అనుకుంటున్నారు. తప్పుడు ఆరోపణలు చేసి బురద జల్లే కార్యక్రమాన్ని చేస్తే చూస్తూ ఊరుకోను.

**త్వరలో సంక్షేమ క్యాలెండర్**

'త్వరలో సంక్షేమ క్యాలెండర్ విడుదల చేస్తాను. పేద కుటుంబాలను బంగారు కుటుంబాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. ప్రజలు ఇబ్బందులు పడకుండా రేషన్ డీలర్ల వద్దే సరుకులు తీసుకునే విధానం అమలు చేస్తున్నాం. రేషన్ తెచ్చుకోలేని వారి కోసం డోర్ డెలివరీ అందిస్తాం. బియ్యం మాఫియాకు అడ్డుకట్ట వేస్తాం.'

'గత ప్రభుత్వం హయాంలో 94 పథకాలకు కేంద్రం ఇచ్చిన నిధులు మళ్లించి రాష్ట్రాన్ని బ్లాక్‌లిస్టులో పెట్టే పరిస్థితి తెచ్చారు. వీళ్లు దుర్వినియోగం చేసిన డబ్బులు చెల్లించి తిరిగి ఆ పథకాలను పునరుద్ధరించాం.'

'ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి ఎక్కువమంది ముందుకొస్తున్నారు. ఎందుకని నన్ను ఢిల్లీలో అడిగారు. మా రాష్ట్రమే వేరు. ఇక్కడ సీబీఎన్ ఉన్నాడు. వేరే రాష్ట్రాల కంటే భిన్నంగా ఆలోచిస్తానని చాలా స్పష్టంగా చెప్పా.'

'వాట్సాప్ గవర్నెన్స్‌లో ్ర403 రకాల సేవలు అందిస్తున్నాం. ఈ నెల 12 నుంచి 500 సేవలు అందిస్తాం.

'నాది డేగ కన్ను.. నానుంచి ఎవరూ తప్పించుకోలేరు. ఎవడైనా తప్పు చేస్తే చండశాసనుడిగా ఉంటాను. తోక జాడిస్తే.. కట్ అయిపోతుంది.'

# ప్రైవేటుకు ఫైబర్‌నెట్

**కేంద్రం అనుమతి కోరిన మౌలిక సదుపాయాల శాఖ**
**ప్రభుత్వ పరిధిలోనే ఆస్తులు**
**నిర్వహణ మాత్రమే ప్రైవేటుకు**

**స్వర్ణసాగరం అమరావతి**

ఫైబర్‌నెట్ సేవల నిర్వహణను ప్రైవేటు సంస్థకు అప్పగించేందుకు రాష్ట్ర మౌలిక సదుపాయాల కల్పనా శాఖ(ఐఅండ్ఐ) సిద్ధమైంది. ఈ మేరకు కేంద్రాన్ని అనుమతి కోరింది. ఇప్పటిదాకా రాష్ట్రంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఏపీ ఫైబర్ నెట్ సేవలను సంస్థ స్వయంగా అందిస్తోంది. అయితే, వైసీపీ హయాంలో ఫైబర్‌నెట్ కార్పొరేషన్ ఆర్థిక కార్యకలాపాలు అస్తవ్యస్తంగా మారి దివాలా అంచుకు చేరింది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఫైబర్‌నెట్ సేవలు అందిస్తున్న సిబ్బంది సమాచారం కూడా లభించని పరిస్థితి ఏర్పడింది. దీంతో.. ఫైబర్‌నెట్ కార్యకలాపాలపై దర్యాప్తు చేయాలని ప్రభుత్వం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాన్ని ఆదేశించింది. ఈ దర్యాప్తు తుదిదశకు చేరుకుంది. మరో పక్షం రోజుల్లోపే నివేదిక ప్రభుత్వానికి చేరనుంది. దీని ఆధారంగా భవిష్యత్ కార్యకలాపాలపై ప్రణాళికలు రచించేందుకు ఐఅండ్ఐ సిద్ధమైంది. 2019–24 మధ్య ఆర్థిక అవకతవకలు భారీగా జరిగాయని విచారణలో గుర్తించినట్టు తెలిసింది. ఉద్యోగ నియామకాల్లోనూ అక్రమాలు చోటు చేసుకున్నాయని తేలింది. వైసీపీ ముఖ్యనేతల అనుచరులకు చెందిన వాహన డ్రైవర్లు, తాడేపల్లి ప్యాలెస్ సూచించినవారికి మౌఖిక సిఫారసులతోనే ఉద్యోగాలు ఇచ్చారు. వారికి నెలకు 4 అంకెల జీతాన్ని చెల్లించారు. గత యాజమాన్య విధానంలోనే ఫైబర్‌నెట్ సేవలను విస్తరించాలంటే.. ఆర్థికంగా చాలా ఖర్చు చేయాల్సి ఉంటుందని భావిస్తున్న నేపథ్యంలో కేంద్రం సవరించిన ఫైబర్‌నెట్ పథకం కింద ప్రైవేటు సంస్థలకు నిర్వహణ బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించింది. ఈ మేరకు అనుమతి ఇవ్వాలంటూ మే 21న డిజిటల్ భారత్ నిధి(డీబీఎన్) అడ్మినిస్ట్రేటర్ నీరజ్ వర్మకు ఐఅండ్ఐ కార్యదర్శి యువరాజ్ లేఖ రాశారు. అయితే, ఫైబర్ నెట్ ఆస్తులను ప్రభుత్వ నియంత్రణలోనే ఉంచనున్నారు. కేవలం సేవలను మాత్రమే ప్రైవేటుకు ఇవ్వనున్నారు. కేంద్రం నుంచి అనుమతి రాగానే కార్యాచరణను ప్రారంభించేందుకు ఐఅండ్ఐ సిద్ధమైంది.

# సర్వే బాట పట్టిన పవన్

**విజయవాడ :** ఏపీ సీఎం, టీడీపీ అధినేత చంద్రబాబు ఏం చేసినా కొన్ని గణాంకాలు, పద్ధతులు పాటిస్తారు. ప్రతి విషయంలో ప్రజల నుంచి సంతృప్తిని కోరుకుంటారు. చివరికి మద్యంపైనా ఆయన సంతృప్తి పాళ్లను లెక్కించుకున్నారు. అంటే ఇది తప్పుకాదు, ప్రజల అభిప్రాయాలను అన్ని విషయాల్లోనూ తెలుసుకునే ప్రక్రియ. తద్వారా ప్రభుత్వ విధానాలను సమీక్షించి, అవసరమైతే మార్చుకునే ప్రయత్నం చేస్తారు. ఇదే విధంగా ఎమ్మెల్యేలు, ఎంపీల పనితీరును కూడా చంద్రబాబు అంచనా వేస్తూనే ఉన్నారు.ప్రజల అభిప్రాయాల మేరకు మార్పులు చేసుకుంటూ పాలనపై సంతృప్తిని సాధిస్తున్నారు. ఈ పరంపరలోనే కూటమి పార్టనర్ అయిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా సర్వేలు చేపడుతున్నారు. తన పార్టీ తరఫున ఆయనతో పాటు ముగ్గురు మంత్రులు ఉన్నారు. వారికి అప్పగించిన శాఖలు సహా తానే చూస్తున్న మూడు నాలుగు శాఖలలో అధికారుల పనితీరును తెలుసుకుంటున్నారు. ప్రజలు ఏమి కోరుకుంటున్నారు? తాము ఏమి చేస్తున్నారు? అన్న విషయాలను సర్వే రూపంలో తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు.తద్వారా ప్రజలకు?పాలనకు మధ్య తేడాలు ఉంటే వాటిని అరికట్టేందుకు, మరింత మంచి పాలనను అందించేందుకు అవకాశం ఉందని పవన్ కళ్యాణ్ భావిస్తున్నారు. ఈ క్రమంలో సొంత పార్టీ ఎమ్మెల్యేలపై కూడా పవన్ కళ్యాణ్ దృష్టి పెట్టారు. మంత్రులుగా ఉన్న ముగ్గురిని తీసేస్తే, జనసేనకు 18 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. వీరిలో నలుగురు నుంచి ఐదుగురి వ్యవహారం వివాదంగా మారిందని జనసేన కార్యాలయానికి ఫిర్యాదులు వచ్చినట్లు సమాచారం. వ్యక్తిగతంగానే కాకుండా కూటమి పరంగా కూడా ఈ అంశాలు సమస్యలుగా ఉన్నాయి.కూటమి పార్టీలతో కలిసిపనిచేయకపోవడం, స్థానిక నాయకులతో సంబంధాలు లేకపోవడం, నియోజకవర్గంలో ఆధిపత్య రాజకీయాలు వంటి అంశాలు జనసేన నేతల దృష్టికి వెళ్లాయి. వచ్చే ఎన్నికల్లోనూ కూటమితోనే కలసి పోటీ చేస్తున్నామన్న క్లారిటీ రావడంతో పవన్ కళ్యాణ్ నియోజకవర్గాల ఇన్ ఛార్జిల విషయంలోనూ



ఆచి తూచి వ్యవహరిస్తున్నారట. అనవసరంగా ఎక్కువ మందిని నియమించుకుని, వారు ఏదో వివాదంలో చిక్కుకుని పార్టీకి, తనకు చెడ్డపేరు తెస్తారన్న భయం మాత్రం పవన్ కల్యాణ్ లో కనిపిస్తుంది.అందుకే ముందుగా ఎంపిక చేసుకున్న నియోజకవర్గాల్లో నమ్మకమైన నేతలను, సుదీర్ఘకాలం నుంచి పార్టీతో నడుస్తున్న వారికి మాత్రమే ఇన్ ఛార్జి పదవులును కట్టబెడుతున్నారు. అంతే తప్ప 175 నియోజకవర్గాల్లో ఇన్ ఛార్జుల నియమించి, అక్కడ టీడీపీ, జనసేన లేదా బీజేపీ, జనసేనలకు మధ్య అనవసర వివాదాలు తలెత్తుతాయని భావిస్తున్నారు. అందుకే ఇప్పటి వరకూ చాలా నియోజకవర్గాల్లోనూ ఇన్ ఛార్జులు లేరు. వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీ స్థానాలు పెరిగితే తాను తీసుకోవాల్సిన స్థానాలపై కూడా అంచనా రావడానికి ఒక సర్వే చేయించాలని కూడా పవన్ కళ్యాణ్ సిద్ధమవుతున్నారని తెలిసింది. పేరున్న సంస్థ చేత సర్వేచేయించి జనసేనకు బలం ఉన్న యాభై నియోజ కవర్గాల పేర్లను ఆయన తెప్పించుకోవాలని భావిస్తున్నారు. ఢిల్లీకి చెందిన సంస్థకు ఈ బాధ్యతలను అప్పగించాలని పవన్ కల్యాణ్ నిర్ణయించినట్లు సమాచారం. సర్వేలో వచ్చిన స్థానాలను అడిగి తీసుకునేందుకు ఆయన సిద్ధమయ్యారు. ఆ సర్వే వచ్చిన తర్వాత ఆ స్థానాల్లో ఇన్ ఛార్జులు లేకపోతే అప్పుడు అక్కడ నమ్మకమైన వారిని నియమించడమా? లేదా తనకు దగ్గరగా ఉన్న నేతలను అక్కడ ఇన్ ఛార్జులుగా పెట్టడమా? అన్నది చేస్తారని పార్టీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం. యాభై నుంచి అరవై బలమైన అసెంబ్లీ స్థానాలతో పాటు ఐదు పార్లమెంటు స్థానాల పేర్లను కూడా తనకు సర్వే చేసి ఇవ్వాలని సదరు సంస్థకు పవన్ కల్యాణ్ బాధ్యత అప్పగించినట్లు తెలిసింది. అదే నిజమైతే వచ్చే ఎన్నికల్లో జనసేన ఐదు పార్లమెంటు, యాభై శాసనసభ నియోజకవర్గాల్లో పోటీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఈ నేపథ్యంలో ఆ 18 మంది ఎమ్మెల్యేల పనితీరుపై జనసేన సర్వే చేపట్టాలని నిర్ణయించినట్టు సమాచారం. తద్వారా విమర్శలు వస్తున్న ఎమ్మెల్యేలు, కలిసిపనిచేయని ఎమ్మెల్యేలు కూడా మార్పు దిశగా తమను తాము మార్చుకుంటారని అంచనా వేస్తున్నారు. మరి ఈ సర్వేలో ఏం జరుగుతుందో చూడాలి.

## అమరావతిలో క్వాంటం వ్యాలీ..

-మొదటిపేజీ తరువాయి

క్వాంటం పార్క్‌లో ఐబీఎం.. 156 క్యూబిట్ క్వాంటం సిస్టం–2ను ఏర్పాటు చేయనుంది. టీసీఎస్ క్వాంటం కంప్యూటింగ్ సర్వీసెస్, సొల్యూషన్స్ సేవలు, క్వాంటంపై పరిశోధన, హైబ్రిడ్ కంప్యూటింగ్ స్ట్రాటజీస్ అందించనుంది. క్లైంట్ నెట్‌వర్క్, స్టార్టప్‌ల నిర్వహణకు ఇంజినీరింగ్ నైపుణ్యాలను ఎల్‌అండ్‌టీ అందించనుంది. 2026 జనవరి 1 నాటికి క్వాంటం వ్యాలీ టెక్నాలజీ పార్క్ సిద్ధం కానుం

## జగన్ ప్రభుత్వంలో రేషన్ సరుకుల అక్రమాలపై విచారణ చేశాం

-మొదటిపేజీ తరువాయి

ఆ వాహనం ఎప్పుడు వస్తుందో తెలియక రోజువారీ పనులు మానుకొని, చిరుద్యోగాలకి సెలవు పెట్టుకోవాల్సి వచ్చేదని వెల్లడించారు. మిగిలిన రేషన్ బియ్యం, సరుకులను అక్రమంగా తరలిస్తున్న విషయంపై సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయిలో విచారణ జరిపిందని వివరించారు. వేలాది టన్నుల అక్రమ బియ్యాన్ని తమ ప్రభుత్వం కాకినాడ, విశాఖపట్నం పోర్టుల్లో పట్టుకుందని గుర్తుచేశారు పవన్ కల్యాణ్.

రేషన్ సరఫరాలో అక్రమాలను అరికట్టేందుకు, ప్రతీ పేద కుటుంబానికి రేషన్ సరుకులు అందించేందుకు ఇకపై ప్రతి నెలా ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు.. ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు.. అలాగే సాయంత్రం 4గంటల నుంచి 8 గంటల వరకు రేషన్ డీలర్ల దుకాణాల వద్ద అందజేస్తామని తెలిపారు. దీని ద్వారా రద్దీని తగ్గించడమే కాకుండా, ప్రతీ ఒక్క కుటుంబానికి అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే దివ్యాంగులకు, 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఇంటి వద్దనే రేషన్ సరుకులు అందించే సౌకర్యాన్ని కూడా ప్రభుత్వం కల్పించిందని వెల్లడించారు. ఈ సదుపాయాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ నేతృత్వంలో ఈ కార్యక్రమం జనరంజకంగా అమలవుతుందని పవన్ కల్యాణ్ ఆకాంక్షించారు.

# ప్రపంచ సుందరి థాయ్ సిరి




-మొదటిపేజీ తరువాయి

**టాప్–20లో నిలిచిన నందినీ గుప్తా..**

ఈసారి భారత సుందరి నందినీ గుప్తాకు మిస్ వరల్డ్ కిరీటం దక్కుతుందని ఎదురుచూసిన అభిమానులకు ఆమె మధ్యలోనే వెనుదిరగడం నిరాశ మిగిలింది. ఆసియా–ఓషియానా ఖండం విభాగంలో తొలుత టాప్–10లో, తర్వాత టాప్–5లోనూ నిలిచిన నందినీ గుప్తా.. ఆ తర్వాత విభాగాల వారీగా టాప్–2ను ఎంపిక చేసిన సమయంలో.. చోటు దక్కించుకోలేకపోయారు. ఆసియో–ఓషియానా విభాగంలో ఫిలిప్పీన్స్, థాయ్‌లాండ్ భామలు టాప్–2లో నిలిచారు. చివరగా ఒక్కో విభాగం నుంచి ఒక్కొక్కరి చొప్పున ఎంపిక చేసిన ఫైనల్ పోటీలో ఆసియా–ఓషియానా విభాగం నుంచి ఓపల్ సుచాత చోటు దక్కించుకున్నారు. చివరి రౌండ్‌లో ఆకట్టుకునే సమాధానం చెప్పి మిస్‌వరల్డ్‌గా నిలిచారు. ఆమెకు రూ.8.5 కోట్ల (మిలియన్ డాలర్లు) నగదు పురస్కారంతోపాటు వజ్రాల కిరీటాన్ని నజరానాగా ఇచ్చారు..

## టెన్త్ పరీక్షల నిర్వహణలో తండ్రీ, కొడుకు ఫెయిల్

-మొదటిపేజీ తరువాయి




మీ అవివేక, అనాలోచిత, పరిణితిలేని నిర్ణయాలతో విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు కష్టాలే ఎదురవుతున్నాయి. 10వ తరగతి పరీక్ష పత్రాల మూల్యాంకనాన్ని కూడా సరిగ్గా నిర్వహించలేని దుస్థితిలో ఉన్న మీరు, మిగతా వ్యవస్థలను ఇంకా ఎంత ఘోరంగా నడుపుతున్నారో అర్థం అవుతోంది. 6.14 లక్షల మంది రాత్రీపగలూ కష్టపడి చదివి పరీక్షలు రాస్తే, జవాబు పత్రాలను సరిగ్గా దిద్ది, పారదర్శకంగా ఫలితాలు వెల్లడించాల్సిన మీరు, ఘోరంగా విఫలమై, విద్యార్థులను, వారి తల్లిదండ్రులను క్షోభకు గురిచేశారు. ఇప్పుడు ప్రతి స్టూడెంట్‌కూడా తన మార్కుల జాబితాపై అనుమానాలు వ్యక్తంచేసే పరిస్థితిని తీసుకు వచ్చారు. మీరు చేసిన తప్పులు కారణంగా ట్రిపుల్ ఐటీ, గురుకుల జూనియర్ కాలేజీలు సహా ఇతరత్రా అడ్మిషన్లలో విద్యార్థులు అన్యాయమైపోయిన ఘటనలు రాష్ట్రవ్యాప్తంగా ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. చంద్రబాబుగారూ దీనికి ఎవరు బాధ్యత వహిస్తారు? అసలు పరీక్షల నిర్వహణ సమయంలోనే మీ బేలతనం బయటపడింది. ప్రశ్నపత్రాలు లీకేజీ అయ్యాయి. అయినాసరే తప్పులను సరిదిద్దుకోకపోవడం మీ అసమర్థతకు నిదర్శనం కాదా? మన రాష్ట్రంలో చదివే ప్రతి విద్యార్థి ప్రపంచస్థాయిలో పోటీని ఎదుర్కొనేలా తీసుకొచ్చిన అనేక సంస్కరణలను వచ్చీరాగానే దెబ్బతీశారు. స్కూళ్లలో నాడు%–%నేడు, గోరుముద్ద, ఇంగ్లీషు మీడియం, సీబీఎస్ఈ నుంచి ఐబీ వరకూ ప్రయాణం, 3వ తరగతి నుంచే టోఫెల్ క్లాసులు, 8వ తరగతి విద్యార్థులకు ట్యాబులు, 3వ తరగతి నుంచే సబ్జెక్టుల వారీగా బోధన ఇలా ప్రతి మంచి కార్యక్రమాన్ని కక్షగట్టి నీరుగార్చారు. తల్లులను ప్రోత్సహిస్తూ ఇచ్చే అమ్మ ఒడిని రద్దుచేశారు. ఇప్పుడు పరీక్షలు నిర్వహణ, ఫలితాల వెల్లడిలోనూ విఫలమవుతున్నారు. చంద్రబాబుగారూం మీరు చేసిన తప్పుల వల్ల విద్యార్థులు బలైపోవడానికి వీల్లేదు. ఎలాంటి ఫీజు లేకుండా కోరిన ప్రతి విద్యార్థి జవాబు పత్రాలను రీవాల్యుయేషన్ చేయండి. తుది ఫలితాలు వచ్చేంతవరకూ టెన్త్ మార్క్స్ ప్రాతిపదికగా చేస్తున్న అడ్మిషన్లను కొన్నిరోజులపాటు నిలిపివేయండి. తప్పులకు బాధ్యులైన విద్యాశాఖ మంత్రి లోకేష్‌తో మొదలు అందరిపైనా చర్యలు తీసుకోవాలని వైయస్ జగన్ డిమాండ్ చేశారు.

మీ కలం - సామాన్యుడి బలం RNI No: APTEL/2020/15985
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# ఎన్ సి సి క్యాడట్లచే పోగాకు వ్యతిరేక దినోత్సవ ర్యాలీ

**నెల్లూరు స్వర్ణ సాగరం మే 31**

10 ఆంధ్ర నావెల్ యూనిట్ ఎన్సిసి నెల్లూరు లెఫ్టినెంట్ కమాండర్ గణేష్ గొదంగవే కమాండింగ్ ఆఫీసర్ ఆదేశాల మేరకు కేఎన్ఆర్ నగరపాలక ఉన్నత పాఠశాల భక్తవత్సల నగర్ నెల్లూరు సెకండ్ ఆఫీసర్ గుండాల నరేంద్రబాబు, ప్రభుత్వ ఆదర్శ ఉన్నత పాఠశాల సంతపేట థర్డ్ ఆఫీసర్ డి. పెంచలయ్య సారధ్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వారి కార్యాలయం సంతపేట నుండి గుప్తా పార్కు వరకు అక్కడి నుండి తిరిగి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని కార్యాలయం వరకు అంతర్జాతీయ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ వి. సుజాత పచ్చ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు అనంతరం ఆమె మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తుల వాడకం వల్ల సంభవించే పలు వ్యాధుల గురించి వివరించారు. జిల్లా వైద్య ఉప ఆరోగ్య అధికారి డాక్టర్ ఖాదరవల్లి మాట్లాడుతూ యువత పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం ఎన్సిసి సెకండ్ ఆఫీసర్ గుండాల నరేంద్రబాబు మాట్లాడుతూ యువత కళాశాల స్థాయిలో పొగాకు ఉత్పత్తుల వాడకాన్ని విరివిగా వినియోగిస్తున్నారని తద్వారా వారి ఒళ్ళు ఇల్లు గుల్ల అవుతుందని అలాంటి పొగాకు ఉత్పత్తుల వాడటానికి యువత దూరంగా ఉండాలని మన చుట్టూ ఉన్న ప్రజలందరికీ కూడా అవగాహన కలిగించాలనే ఈ ర్యాలీని నిర్వహించామని అన్నారు. అనంతరం పొగాకు ఉత్పత్తుల వాడకానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ నిర్వహిం చారు.




డి ఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో నిర్వహించినటువంటి అవగాహన సదస్సులో ఎన్సిసి క్యాడేట్లకు పొగాకు ఉత్పత్తుల వాడకం వల్ల సంభవించే పలు రకాల వ్యాధుల గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి దుర అలవాట్లకు దూరంగా ఉండవలసినటువంటి ఆవశ్యకత గురించి అవగాహన కల్పించడం జరిగింది. కే ఎన్ ఆర్ హై స్కూల్, ఆదర్శ ఉన్నత పాఠశాల, సంత పేట, వై కే ఆర్ కళాశాల,కోవూరు, వివేకానంద డిగ్రీ కళాశాల నెల్లూరు, ఎస్ వి సి ఎన్ కళాశాల, నార్త్ రాజుపాలెం ఎన్సిసి క్యాడెట్లు విరివిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ యశ్వంత్, ఎం. హాసిని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు, నారాయణ మెడికల్ కళాశాల నర్సింగ్ స్టాఫ్ తరులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

# “విజ్ఞాన పర్యాటక కేంద్రంగా మారిన ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీ ‘బటర్‌ఫ్లై గార్డెన్’

## 50 మంది అగ్రికల్చర్ బి.ఎస్.సి. విద్యార్థుల సందర్శన

**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం మే 31**

: భారతదేశంలోని అతిపెద్ద స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తిదారులలో (IPP) ఒకటైన ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీ ఇండియా లిమిటెడ్ (SEIL Energy India Limited) ఇటీవల అభివృద్ధి చేసిన అందమైన సీతాకోకచిలుక తోట (Butterfly Garden) విజ్ఞాన పర్యటనలకు ప్రముఖ వేదిక అవుతోంది. పరిశ్రమలు మరియు ప్రకృతి సహజీవనం చేయగలవని నిరూపించేలా అబ్బుతంగా ఏర్పాటు చేసిన ఈ సీతాకోకచిలుక తోట ను శనివారం నాడు ప్రకాశం జిల్లా కనిగిరిలోని కదిరి బాబు రావు వ్యవసాయ కళాశాల విద్యార్థుల బృందం వారి అధ్యాపకులతో కలిసి సందర్శిఒచింది. ఫ్లోరికల్చర్, ల్యాండ్‌స్కేపింగ్ కోర్సుల కింద వారి ‘స్కిల్ ఎన్‌హాన్స్‌మెంట్ ప్రాక్టికల్ ఎక్స్‌పోజర్’లో భాగంగా యాభై (50) మంది అగ్రికల్చర్ బి.ఎస్.సి. ఫస్ట్ ఇయర్ (ఆనర్స్) విద్యార్థులు ఇక్కడి సౌకర్యాలను చూసి ముగ్ధులై ఉద్యానవనాల ప్రాథమిక విషయాల గురించి తెలుసుకున్నారు. కంపెనీ CEO రాఘవ్ త్రివేది గారి ఆలోచనతో పురుడు పోసుకున్నSEIL బటర్‌ఫ్లై గార్డెన్ లో వివిధ రకాల అందమైన సీతాకోకచిలుకల జాతులు ఉన్నాయి. ఇది నెల్లూరు మరియు చుట్టుపక్కల జిల్లాల్లో ఒక ప్రత్యేకమైన సౌకర్యంగా మారింది. ఈ ప్రత్యేకమైన పర్యావరణ అనుకూల నిర్ణయం పర్యావరణ స్థిరత్వం పట్ల కంపెనీ నిబద్ధతకు నిదర్శనం. దీంతో ప్రకృతిని కాపాడటమే



కాకుండా స్థానిక పర్యావరణనికి కూడా మద్దతు లభిస్తుంది. ఈ సందర్భంగా కంపనీ CEO రాఘవ్ త్రివేది మాట్లాడుతూ... “పరిశ్రమ మరియు ప్రకృతి మధ్య సామరస్యపూర్వక సంబంధాన్ని పెంపొందించడంలో భాగంగానే బటర్‌ఫ్లై గార్డెన్ ఏర్పాటు చేశాం. పర్యావరణ స్థిరత్వం పట్ల మా అంకితభావానికి ఇది ఒక ఉదాహరణ. కదిరి బాబు రావు వ్యవసాయ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులతో మా అనుభవం, నైపుణ్యాన్ని పంచుకోవడానికి మేము సంతోషిస్తున్నాము. ఇది తదుపరి తరం వ్యవసాయ నిపుణులకు స్ఫూర్తినిస్తుంది” అని అన్నారు.

స్థిరత్వం పట్ల SEIL ఎనర్జీ నిబద్ధతను కదిరి బాబు రావు వ్యవసాయ కళాశాల విద్యార్థులు మరియు అధ్యాపకులు అభినందించారు. తమ కృతజ్ఞతను వ్యక్తం చేశారు. కంపెనీ O&M (ఆపరేషన్స్ మరియు మెయింటనెన్స్) హెడ్ సునీల్ కుమార్ గుప్తా విద్యార్థులకు సాదర స్వాగతం పలికారు. బటర్‌ఫ్లై గార్డెన్ యొక్క ప్రత్యేకత, కంపెనీ స్థిరమైన అభివృద్ధి చొరవల గురించి వివరించారు

# పసికందుపై అత్యాచారం నిందితులను కఠినంగా శిక్షించాలి



## సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ డిమాండ్

**వెంకటాచలం స్వర్ణ సాగరం మే 31**

కడప జిల్లాలోని మైలవరం మండలం ఏ కంబాల దీన్నే గ్రామంలో మూడున్నర సంవత్సరాల దీక్షిత అనే పసికందుని అత్యాచారం చేసి చంపి కంపచెట్లల్లో పడేయడం జరిగింది ఈ ఘటన రాష్ట్ర ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసింది గుండెలను పిండేసేటువంటి చర్య ఇటువంటి అఘాయిత్యాలకు పాల్పడిన వారిపై కట్టిన చర్యలు తీసుకొని రెండవ వ్యక్తి ఇటువంటి చర్యలకు పాల్పడాలంటే భయభ్రాంతులకు గురయ్యే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరుతూ శనివారం సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూనేటి సమాజంలో తల్లిదండ్రులు ఆడపిల్లలు పుట్టారని ఆనందపడాలా లేకపోతే వాళ్ళని ఎలా కాపాడుకోవాలని అల్లాడిపోవాలో అర్థం కాని పరిస్థితి. లిఇటువంటి చర్యలకు పాల్పడేవారు ఎంతటి వారైనా సరే పోలీస్ వ్యవస్థ కఠినమైన చర్యలు తీసుకొని రెండో వ్యక్తి ఇటువంటి ఘటనలకు పాల్పడకుండా ఇంకో కుటుంబం కన్నీరు మునీరు కాకుండా చూస్తారని మనస్ఫూర్తిగా కోరుతూ ప్రభుత్వం ఆ కుటుంబానికి రెండు ఎకరాల పొలం ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం ఇవ్వడం జరిగింది పోయిన ప్రాణాన్ని తీసుకురాలేము గాని ఆ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఆ ఉన్మాదిపై కఠిన చర్యలు తీసుకుంటుందని తెలియజేస్తున్నాం.ఈ కార్యక్రమంలో మణి ,మండల ప్రధాన కార్యదర్శి కాకశివకుమార్, చల్లా చెంచయ్య, మనుబోలు అజయ్, మంగపతి వంశీ ,మంగపతి సాయి, తురక పవన్ పాల్గొన్నారు

# కాణిపాక స్వామివారిని దర్శించుకున్న మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి



**కాణిపాకం మే 31 స్వర్ణ సాగరం**

గణనాధుని సేవలో మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న విశాఖ జిల్లా, మాడుగుల, నియోజకవర్గ శాసనసభ్యులు మరియు మాజీ మంత్రి వర్యులు, బండారు సత్యనారాయణమూర్తి , కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన ఈ ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, కార్యక్రమంలో సూపర్డెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, ు పాల్గొన్నారు.

# స్వామి వారి గోశాలను తనిఖీ చేసిన ఆలయ ఈవో పెంచల కిషోర్





**కాణిపాకం మే 31 స్వర్ణ సాగరం**

శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం గోశాల నందు తనిఖీలు నిర్వహించిన దేవస్థానం ఈ.వో శ్రీ పెంచల కిషోర్ , గోశాలలోని లోని ఆవులకు వేయు దాన, పచ్చికసువు, ఎండి గడ్డి, రికార్డులను పరిశీలించి, పరిశుభ్రతపై ఆరా తీసి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు, ఈ కార్యక్రమంలో ఈ.ఈ వెంకటనారాయణ, ఏఈఓ ధనంజయ, సూపర్డెంట్ కోదండపాణి, తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# “భక్తులను అలరించిన శ్రీ సీతారాముల కళ్యాణం’



## అలరించిన మాధవ్ ఈవెంట్ నృత్యాలు

## విద్యుత్ దీప కాంతుల మధ్య వెంకటేశ్వర మత్స్యకార పాలెం

**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం మే 31**

మండలంలోని కోడూరు పంచాయతీ కొత్తకోడూరు వెంకటేశ్వర మత్స్యకార పాలెం లో శనివారం స్థానిక శ్రీరామ ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. గ్రామ పెద్దకాపు మునిరత్నం కొండూరు పరుశురామయ్య కొండూరు వెంకటేశ్వర్లు కమిటీ సభ్యుల నేతృత్వంలో గ్రామస్తులు సమైక్యంగా ఈ వేడుకలలో పాల్గొని శ్రీ సీతారాముల కళ్యాణం ఘనంగా జరుపుకున్నారు. అర్చకులు మాచవోలు వెంకట సుబ్రహ్మణ్యం శ్రీ సీతారాముల కళ్యాణ వైభవాన్ని గ్రామస్తులకు వివరించారు. శ్రీ సీతారాముల ఆదర్శాలను ఆచరణలో పెట్టి గ్రామం సుభిక్షంగా ఉండాలని దైవాన్ని వేడుకున్నారు. బ్యాండ్ మేళం నాదస్వర వాయిద్యాలు బాణాసంచా విద్యుత్ దీప కాంతులతో వెంకటేశ్వర పాలెం రామాలయం భక్తులతో కిటకిటలాడింది. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా మాధవ్ ఈవెంట్ వారి నృత్య ప్రదర్శనలు గ్రామస్తులను భక్తులను విశేషంగా ఆకర్షించాయి గతంలో ఈ ప్రాంతంలో ఎన్నడూ లేని విధంగా పెద్దకాపు ఆవుల మునిరత్నం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని శ్రీ సీతారామ కళ్యాణ నిర్వహణకు కృషి చేయడంపట్ల హర్షం వ్యక్తం చేశారు

# యోగ సాధనతో సంపూర్ణ ఆరోగ్యం - డిపో మేనేజర్



**కనిగిరి స్వర్ణ సాగరం మే 31**

యోగాను ఉద్యోగులు క్రమం తప్పకుండా సాధనచేస్తే శారీరక, మానసిక, భావోద్వేగ శ్రేయస్సును సాధించడానికి దోహదపడుతుందని కనిగిరి ఆర్ టి సి డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం అన్నారు.స్థానిక ఆర్ టి సి డిపోలో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రజా రవాణా శాఖ ఉద్యోగులకు డిపో మేనేజర్ ఆధ్వర్యంలో యోగ గురువులు స్వర్ణ రమణయ్య యోగాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగ సాధనతో సంపూర్ణ ఆరోగ్యం సాధించవచ్చునని ఉద్యోగులు యోగాను క్రమం తప్పకుండా సాధనచేయడం వల్ల హృదయ సంబంధ ఫిట్ నెస్ పెరగడం,వత్తిడిని నియత్రించుకోవడం,షుగర్ రక్తపోటు సాధారణీకరణ వంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయన్నారు.యోగా అనేది మానసిక ఒత్తిడిని తగ్గించడానికి మరియు ప్రశాంతతను సాధించడానికి ఒక మార్గమని ఇది శ్వాస, ధ్యానం, మరియు సున్నితమైన కదలికల ద్వారా మనస్సును శాంతపరచడానికి మరియు ఒత్తిడిని తగ్గించడానికి సహాయపడుతుందని ప్రముఖ యోగ గురువులు ప్రభుత్వ ఉపాధ్యాయులు స్వర్ణ రమణయ్య యోగ ప్రయోజనాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రజా రవాణా ఉద్యోగులు పాల్గొన్నారు.

# ‘వెన్నుపోటు దినం’ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఇంచార్జి దద్దాల

**కనిగిరి స్వర్ణ సాగరం మే 31**



హామీలు నెరవేర్చకుండా ఏడాదిగా సీఎం నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న మోసాన్ని ప్రజలకి గుర్తు చేస్తూ జూన్ 4న వెన్నుపోటు దినం నిర్వహించనున్న సందర్భంగా పోస్టర్స్ ఆవిష్కరించడం జరిగింది.ఈ నిరసన కార్యక్రమం పోస్టర్‌ను ఒంగోలు పార్టీ కార్యాలయంలో వైసీపీ జిల్లా పార్టీ అధ్యక్షులు,దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి,జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ,పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి,కనిగిరి ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్,మాజీ మంత్రివర్యులు మేరుగ నాగార్జున, ఆదిమూలపు సురేష్,మాజీ ఎమ్మెల్యే మార్కాపురం ఇంచార్జి అన్నా రాంబాబు, ఒంగోలు ఇంచార్జి చుండూరి రవి పోస్టర్స్ ఆవిష్కరించడం జరిగింది.

# గో సంరక్షణ ట్రస్ట్ కు విరాళం



### విరాళం ఆలయ అధికారులకు అందజేస్తున్న దాతలు

**కాణిపాకం మే 31 స్వర్ణ సాగరం**

గో సంరక్షణ ట్రస్ట్ కు విరాళం. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం నందు నిర్వహిస్తున్న గోసంరక్షణ ట్రస్ట్ కి విరాళం 1,00,116 రూపాయలు, దాత శ్రీకాంత్ రెడ్డి , వారి కుటుంబ సభ్యులు, రొంపిచర్ల వాస్తవ్యులు, ఆలయ అధికారులు వీరికి దర్శన ఏర్పాట్లు చేసి అనంతరం ఆశీర్వాద వేద పండితులచే ఆశీర్వాదం చేయించి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్ కోదండపాణి, తదితరులు ఉన్నారు.

# జోరుగా పింఛన్లు అందజేత.



**నాయుడుపేట స్వర్ణ సాగరం మే 31.**

సూళ్లూరుపేట నియోజక వర్గ ఎంఎల్ఏ నెలవల విజయ శ్రీ గారు శనివారం స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి నాయుడుపేట పట్టణంలో ఉన్న బీడీ కాలనీ లో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామిని అమలు చేస్తూ ఉన్నారు అని,అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని తెలియజేసారు.ఈ కార్య క్రమంలో ఎంఎల్ఏ గారితో పాటు నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా,సచివాలయం సిబ్బంది మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్య కర్తలు పాల్గొన్నారు.జూన్ నెలలో మరికొన్ని పథకాలు కూడా అమలు చేయబోతున్నట్లుగా ఎంఎల్ఏ గారు తెలియజేసారు.

# ఉగ్రవాద నిర్మూలనకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి.



### సమైక్యతా యాత్రలలో సి.పి.ఎం డిమాండ్.

**స్వర్ణ సాగరం కె వి బి పురం:**

సిపిఎం పార్టీ ప్రాంతీయ కమిటీ కార్యదర్శి నాగలాపురం నాగరాజు మాట్లాడుతూ ఉగ్రవాద నిర్మూలనకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని. మతసామరస్యం దేశ సమగ్రత పరిరక్షణ కోరుతూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా సి. పి.ఎం పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న సమైక్యత యాత్రలలో భాగంగా తిరుపతి జిల్లా కే వి బి పురం మండలం లోరాగిగుంట లోశనివారం మసీదు దగ్గర్నుంచి దామరకుంట దాకా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్మించా సమైక్యతా యాత్ర , కరపత్రాలను ప్రజలకు అందజేస్తూ కొనసాగింది. ఈ ప్రదర్శనలో ఉగ్రవాదులు, మతోన్మాదానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేపట్టడం జరిగింది. జమ్మూ కాశ్మీర్ లోని పెహల్గామ్ లో 26 మంది పర్యాటకులను హతమార్చిన ఉగ్రవాదులను ఖండిస్తూ సమైక్యత యాత్రను ప్రారంభించామన్నారు. ఆపరేషన్ సింధూర్ పేరుతో యుద్ధం ప్రకటించి ఉగ్రవాదులను అంతమొందించామని ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేశామని చెబుతున్నారని, ఇప్పటివరకు ఉగ్రవాదులు ఎక్కడ నుండి వచ్చారని ఎంతమందిని పట్టుకున్నామని ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ కమిటీ కార్యదర్శ్శి నాగలాపురం నాగరాజు గా సలీం బాస్ గౌస్ లేవు లఫియా మనోహర్ కాశ్మీ ఓల్డ్ రఫీ సుబ్రహ్మణ్యం వర్మ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# నేటి నుండి చౌక దుకాణాల ద్వారా రేషన్ పంపిణీ.

**చిత్తూరు, స్వర్ణ సాగరం,మే 31**



ప్రజా పంపిణీ వ్యవస్థ ( పిడిఎస్) ద్వారా జూన్ 1వ తేదీ నుండి జిల్లా వ్యాప్తంగా రేషన్ పంపిణీని రేషన్ షాపుల ద్వారా మాత్రమే పంపిణీ చేయనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ రేషన్ పంపిణీ కార్యక్రమం డీలర్ల ద్వారా ఆదివారాలు మరియు సెలవు దినాలతో సహా.. 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు 15 రోజుల పాటు నిర్వహించడంజరుగుతుందన్నారు. నిత్యావసర సరుకులు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మరియు సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు కార్డుదారులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.పోర్టబిలిటీ సౌకర్యంఅందుబాటులో ఉన్నందున, కార్డుదారులు తమకు సమీపంలోని ఏ రేషన్ షాప్ నుండైనా సరుకులు పొందవచ్చుని, ఈ సౌకర్యాన్ని రైస్ కార్డుదారులందరూ సద్వినియోగం చేసు కోవచ్చున్నారు. 65 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నవారు లేదా అంగ వైకల్యం ఉన్నవారు లేదా అనారోగ్యముతో మంచం మీద ఉన్న కార్డుదారుల ఇంటి వద్దకే.. డీలరు 1వ తేదీ నుంచి 5వ తేదీ వరకు మధ్యాహ్నం 12 గం. నుండి 4 గం. లోపల రేషన్ సరుకులను పంపిణీ చేస్తారని జేసీ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# క్రొత్త పెన్షన్ల మంజూరుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

### మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

**కనిగిరి స్వర్ణ సాగరం మే 31**

పేదలకు పెన్షన్స్ ద్వారా వారి కుటుంభానికి ఆర్ధిక భరోసా కల్పిస్తుంది కనుక ప్రభుత్వం క్రొత్త పెంక్షన్స్ మంజూరు చేయాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు.శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మున్సిపాలిటీ పరిధిలోని బొగ్గుల కాలనీలో అధికారులతో కలిసి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పెన్షన్స్ మంజూరు చేయడం జరిగింది. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికి సంవత్సరం పూర్తి కావస్తున్నప్పటికీ ఇంతవరకు కొత్త పెన్షన్లు మంజూరు చేయలేదని ,అర్హత కలిగి కొత్త పెన్షన్ల మంజూరు కొరకు చాలామంది లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారు.ప్రభుత్వం చొరవ చూపి కొత్త పెన్షన్లు వెంటనే మంజూరు చేసినట్లయితే వారి కుటుంబాలలో ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పడినట్లుగా ఉంటుందని ఆయన అన్నారు.అలాగే డిశంబర్ 2023 తర్వాత 60 ఏళ్లు పూర్తి అయ్యి పెన్షన్ పొందుతూ భర్త చనిపోతే విత్తంతు పెన్షన్ క్రింద భార్యకు పెన్షన్ మంజూరు చేస్తామని ప్రభుత్వం ప్రకటించినది.కానీ కొంత సమయంలో మాత్రమే పెన్షన్ ఇస్తామనడం సబబు కాదని ఆయన కొనియాడారు. ప్రతి ఒక్కరికి వితంతు పెన్షన్ మంజూరు చేసే విధంగా ఉత్తర్వులు మంజూరు చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఇంతవరకు ఒక్క పెన్షన్ కూడా మంజూరు చేయకపోవడం బాధాకరమన్నారు.ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని కొత్త పెన్షన్ల మంజూరుకు చర్యలు తీసుకోవాలని చైర్మన్ ప్రభుత్వాన్ని కోరారు.ప్రభుత్వం డయాలసిస్ పెన్షన్స్ తీసుకొనే వారికి నిలుపుదళ చేసి అర్హతపై విచారణ చేస్తున్నారని అలా వెంటనే విచారణ పూర్తి చేసి పెన్షన్ రద్దు చేస్తే చాలా శుభ పరిణామం కానీ పేరుతో చాలా పెన్షన్లు ఆపి వాటిపై ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు.కావున ప్రభుత్వం పెన్షన్స్ విషయంలో స్పష్టంగా చర్యలు తీసుకొని తక్షణమే పెన్షన్స్ దారులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని చైర్మన్ కోరారు.ఈ కార్యక్రమంలో సచివాలయం ఉద్యోగులు పెన్షన్స్ లబ్దిదారులు ప్రజలు పాల్గొన్నారు.





# వేడుకగా ముంగమూరి పరమేశ్వరి దేవికి ఉద్వాసనం కుంబాభిషేకం



### గ్రామంలో 500 మందికి అన్నదానం

### వేడుకగా చండీ హెూమం

### ఆలయ కమిటీ సభ్యులు తాడిపత్తి శోభన్

**స్వర్ణ సాగరం ఓజిలి మే 31:**



మండల పరిధిలోని ఆర్మేనిపాడు గ్రామంలో గ్రామ దేవత శ్రీ ముంగమూరి పరమేశ్వరి దేవి పదవ వార్షికోత్సవ వేడుకలను గ్రామస్థుల ఆధ్వర్యంలో రెండవ రోజు ఆలయ కమిటీ సభ్యులు తాడిపత్రి శోభన్ శనివారం వేడుకగా నిర్వహించారు. గ్రామస్తులంతా కలసి మేళ తాళాలు నడుమ ఆలయం కు చేరుకున్నారు. ఆలయ పండితులు అమ్మవారికి గణపతి పూజ పుణ్యా హవాచనము నిర్వహించారు. గ్రామానికి చెందిన మహిళలు అమ్మవారికి ఉద్వాసనం కుంభాభిషేకం కార్యక్రమంను వేడుకగా నిర్వహించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఆలయ పండితులు దుర్గా సప్తశతి చండీ హెూమం ను వైభవంగా నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. అమ్మవారికి హారతులు పట్టి భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు. మధ్యాహ్నం గ్రామంలోని 500 మందికి అన్న సంతాపన కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం ఉదయం గ్రామ పొంగళ్ళు, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తాడిపత్రి శోభన్ తెలియజేశారు. గ్రామ పొంగళ్ళు ను గ్రామస్తులంతా కలసి విజయవంతం చేయాలని కోరారు.

# నిస్సహాయులకు అండ ఎన్టీఆర్ భరోసా పింఛన్లు..



### గంగవరం లో పింఛన్లు పంపిణీ చేసిన శింగారెడ్డి లక్ష్మీనరసారెడ్డి..

**కోవూరు, స్వర్ణ సాగరం, మే 31 :**

నెల్లూరు జిల్లా కోవూరు మండలంలోని గంగవరం గ్రామంలో జరిగిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాటూరు నీటి సంఘాల ఉపాధ్యక్షులు, జొన్నవాడ మాజీ ట్రస్టీ శింగారెడ్డి లక్ష్మీనరసారెడ్డి లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పింఛన్లను అందజేసిన అనంతరం, స్థానిక రామచంద్రపురం కాలనీలో ఆయన ప్రసంగించారు.ఈ సందర్భంగా శింగారెడ్డి లక్ష్మీనరసారెడ్డి మాట్లాడుతూ.... తెలుగుదేశం ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ముఖ్యంగా పింఛన్ల పెంపుదల ద్వారా వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ఆర్థిక భరోసా కల్పిస్తోందని అన్నారు. గత ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి 3000 రూపాయల పింఛన్ ఇస్తానని అబద్ధపు హామీలు ఇచ్చి ఓట్లు వేయించుకున్నారని, అయితే ఐదు సంవత్సరాలలో సంవత్సరానికి కొంత కొంత పెంచుకుంటూ వచ్చి ఐదేళ్లకు కేవలం వెయ్యి రూపాయలు మాత్రమే పెంచారని విమర్శించారు. అదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని తెలుగుదేశం ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుందని శింగారెడ్డి లక్ష్మీనరసారెడ్డి స్పష్టం చేశారు. 2014లో 200 రూపాయల పింఛన్‌ను 2000 రూపాయలకు పెంచిన ఘనత చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. ప్రస్తుతం 2024లో ఒకేసారి మూడు వేల పింఛన్‌ను 4000 రూపాయలకు పెంచి, పేదల పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకున్నారని ఆయన తెలియజేశారు.

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ, కులం, మతం, పార్టీల బేధం లేకుండా అందరికీ సంక్షేమ పథకాలు అందేలా తెలుగుదేశం ప్రభుత్వం కృషి చేస్తోందని శింగారెడ్డి లక్ష్మీనరసారెడ్డి ఉద్ఘాటించారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని, వృద్ధులకు, నిస్సహాయులకు ఆత్మగౌరవాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంచే ఒక అండ అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఇర్షాద్, తెలుగుదేశం గ్రామ ప్రధాన కార్యదర్శి ఎడ్ల వెంకటరమణారెడ్డి, ఉపాధ్యక్షులు దామర్ల రమేష్, సీనియర్ నాయకులు తలారి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని నాయకులు తెలిపారు.

# కనిగిరి లో ఘనంగా సిపిఐ నియోజకవర్గ 4వ మహాసభ భారీ ర్యాలీ.






### వెలుగొండ ప్రాజెక్టుకు 4వేల కోట్లు నిధులు కేటాయించాలి.

### పేదలకు పట్టణంలో 2, గ్రామీణ ప్రాంతాలలో 3 సెంట్లు ఇంటి స్థలం,ఇంటి నిర్మాణానికి 5 లక్షలుఇవ్వాలి.

### ప్రభుత్వ భూములు భూమి లేని ప్రతి పెద్ద కుటుంబానికి 3 ఎకరాలు పంచాలి సిపిఐ డిమాండ్.

**కనిగిరి స్వర్ణ సాగరం మే 31**

సిపిఐ పార్టీ నియోజక వర్గం 4వ మహాసభను శనివారం స్థానిక ఒంగోలు బస్టాండ్ లోని షాదిఖానా లో నిర్వహించడం జరిగింది.పులి వెంకటరెడ్డి పార్క్ వద్ద నుంచి వైయస్సార్ రోడ్,ఎమ్మెస్సార్ రోడ్ బొడ్డిచావిడి మీదుగా ఒంగోలు బస్టాండ్ లోని షాదీ ఖానా వరకు సిపిఐ పార్టీ జెండాలు చేతపట్టి నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ ప్రదర్శనను నిర్వహించారు.అనంతరం షాది ఖానా వద్ద సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై రవీంద్రబాబు ఎర్ర జెండాను ఎగరవేయడం జరిగింది. వజ్రాల సుబ్బారావు,గులాం హుస్సేన్, జయంపు పవిత్ర అధ్యక్షతన నిర్వహించిన ఈ మహాసభకు సిపిఐ జిల్లా కార్యదర్శి యంఎల్ నారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ పార్టీ పేదల పక్షాన నిలిచి కార్మిక,కర్షక, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశాన్ని అప్పుల పాలు చేశాయన్నారు.

రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ పేరుతో కనిగిరి ప్రాంతంలో 4 ఎకరాల భూమిని అంబానీ సంస్థలకు ప్రభుత్వం కట్టపెట్టిందన్నారు. పేదలకు పట్టణంలో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఇళ్ల స్థలాలు మంజూరు చేసి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు పేదలకు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ భూములను భూమిలేని ప్రతి పేద కుటుంబానికి 3 ఎకరాలు చొప్పున భూమిని పంచాలని సిపిఐ పార్టీ తరపున డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎన్నికలముందు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా పేదలను మోసం చేసిందని ఆయన అన్నారు.2వ తారీఖున పేదలకు ఇళ్ల స్థలాలు కల్పించాలని ఆర్డీవో ఆఫీస్ వద్ద చేసే ధర్నా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు.వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి అయితే వెనుకబడిన ప్రాంతమైన ప్రకాశం జిల్లా వాసులకు త్రాగు, సాగునీరు పుష్కలంగా అందుతాయి అన్నారు.

ఆనాడు కమ్యూనిస్టు పార్టీ పోరాట ఫలితంగా వెలుగొండ ప్రాజెక్ట్ మొదలుపెట్టడం జరిగిందని నేటికీ కూడా వెలుగొండ ప్రాజెక్ట్ ని పూర్తి చేయాలని కమ్యూనిస్టు పార్టీ పోరాడుతూనే ఉందన్నారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై రవీంద్రబాబు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదలని మోసం చేస్తున్నాయని పేదల ఓట్లతో అధికారంలోకి వచ్చి వారిని అణగదొక్కే ప్రయత్నాలు నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయన్నారు.సిపిఐ మండల కార్యదర్శి జిపి రామారావు మాట్లాడుతూ 100 సంవత్సరాల సిపిఐ పార్టీ చరిత్రలో పేదల పక్షాన అనేక ఉద్యమాలు చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో అన్ని ప్రజా సంఘాల నాయకులు, మహిళా సంఘాల నాయకులు బారీగా అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# జూన్ 4 న పూతలపట్టు లో జరిగే వెన్నుపోటు దినోత్సవం విజయవంతం చేయండి

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మే 31

పూతలపట్టు నియోజకవర్గం లో జూన్ 4 జరిగే వెన్నుపోటు దినోత్సవ కార్యక్రమానికి విజయ వంతం చేయాలని తరలిరండి!..పూతలపట్టు నియోజవర్గ మాజీ శాసనసభ్యులు డాక్టర్ సునీల్ కుమార్ కోరారు శనివారం బంగారుపాళ్యం మండల వైఎస్సాఆర్ పార్టీ నాయకులు కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ పూతలపట్టు నియోజవర్గం నందు జూన్ 4వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు జరగబోవు వెన్నుపోటు దినోత్సవ కార్యక్రమంలో పూతలపట్టు నియోజవర్గ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం అవుతున్న సూపర్ సిక్స్ పథకాలు రాష్ట్రంలో అములు కాలేదని కూటమి ప్రభుత్వం చెప్పిన హామీలను తుంగలోకి తొక్కి ప్రజలకు మేలు చేయకపోవడంపై.... ఓటు వేసిన ప్రజలే తిరుగుబాటు చేస్తున్నారని కూటమి ప్రభుత్వం మహానాడు కార్యక్రమాలు పెట్టి తమ నేతల్ను పొగడ్తలతో ముంచెత్తుకునే దిశగా వారికి వారే గొప్పలు చెప్పుకుంటున్నారే కానీప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను మరచిపోయి అభివృద్ధి శూన్యంగా మారి మాట ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను మాటలకు పరిమితమయ్యాయి గాని అన్ని విధాల ఒక సంవత్సర కాలంలో ప్రజలు చేదు అనుభవాన్ని అనుభవిస్తున్నారనిప్రజలకు చేదు అనుభవాన్ని చూపించిన ప్రభుత్వాన్ని వెంటనే దించాలని, దీనిపై కూటమి ప్రభుత్వం ప్రజలను వెన్నుపోటు పొడిచిందని ప్రజల కోసం పోరాడే పార్టీ వైఎస్ఆర్సిపి పార్టీ అని సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు జిల్లా లో మామిడి రైతులు ధరలు లేక ఆవేదన చెందుతుంటే మామిడి రైతులనుమభ్య పెట్టేందుకే సమావేశాలు నిర్వహిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జిల్లా లోని మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అములు చేసేంతవరకు పోరాటం చేస్తామని అన్నారు మాజీ జడ్పీ చైర్మన్ కుమార్ రాజా మాట్లాడుతూ రాష్ట్రం లో రెడ్ బుక్ పాలన జరుగుతున్నాదని వైఎస్సాఆర్ నాయకులు కార్యకర్తలు పై దాడి చేసి వైఎస్సాఆర్పార్టీ నాయకుల పైనే తప్పుడు కేసులు పెడుతున్నారని తప్పుడు కేసులు పెట్టి వారిని రానున్న రోజుల్లో వదిలి పెట్టేది లేదని అన్నారుపూతలపట్టు నియోజకవర్గం లో ఉన్న అన్ని పంచాయతీల నుండి వైయస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జూన్ 4వ తేదీ జరగబోయే ధర్నా కార్యక్రమానికి విజయవంతం చేయాలని మండల కన్వీనర్ పాలేరు రామచంద్రారెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాలేరు రామచంద్రారెడ్డి,మాజీ జడ్పీ చైర్మన్ ఎ ం.బి. కుమార్ రాజా, ఎంపీపీ అమరావతి,వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి,జిల్లా నాయకులు ప్రకాష్ రెడ్డి,క్రిష్ణమూర్తి,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి,జిల్లా మాజీ కోఆప్షన్ మెంబర్ అన్ను,మండల సర్పంచుల సంఘ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి అమర్నాథ్,గోవింద్‌స్వామి,శీను, పరదేశి, నియోజకవర్గం రైతు విభాగం మరియు సోషియల్ మీడియా అధ్యక్షులు పాలాక్షిరెడ్డి,రెడ్డప్ప, భారతమ్మ, రాజా,మండల యువత అధ్యక్షులు గజేంద్ర,మండల వాణిజ్య విభాగం అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి,మండల బూత్ కమిటీ అధ్యక్షుడు భానుప్రకాష్,సోషియల్ మిడియా అధ్యక్షుడు శైలేష్ బాబు,మండల వాలంటీర్ల అధ్యక్షుడు సుదర్శన్,ట్రేడ్ యునియన్ అధ్యక్షుడు రియాజ్, మండల మైనార్టీ అధ్యక్షులు షాకీర్, విజయ్ కుమార్,రఘు,అశోక్, కుట్టి రాయల్,కుమారస్వామి,అశోక్ రెడ్డి,జగదీష్ రెడ్డి,ఖాదర్ కరుణాకర్,జగదీష్, ముబారక్,కార్తిక్,మండలంలోని ఎంపీటీసీలు సర్పంచులు వైయస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# నిస్సహాయులకు అండ ఎన్టీఆర్ భరోసా పింఛన్లు..



## గుండాలమ్మపాలెంలో పింఛన్లు పంపిణీ చేసిన సురేష్ రెడ్డి..

కోవూరు, స్వర్ణ సాగరం, మే 31 :

నెల్లూరు జిల్లా కొడవలూరు మండలంలోని గుండాలమ్మపాలెం గ్రామంలో జరిగిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పల్లంరెడ్డి సురేష్ రెడ్డి లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పింఛన్లను అందజేసిన అనంతరం, ఆయన ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు మరియు నెల్లూరు పార్లమెంటు సభ్యులు గౌరవనీయులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు మరియు కోవూరు శాసనసభ్యురాలు మరియు టీటీడీ బోర్డు మెంబర్ గౌరవనీయులు శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారి సూచనల మేరకు కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని గుండాలంపాలెం గ్రామంలో సచివాలయం సిబ్బందితో కలిసి ఎంతో విజయవంతంగా అవ్వా తాతలకు మరియు వికలాంగులకు పెన్షన్ అందజేయడం జరిగిందన్నారు.తెలుగుదేశం ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ముఖ్యంగా పింఛన్ల పెంపుదల ద్వారా వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ఆర్థిక భరోసా కల్పిస్తోందని అన్నారు. గత ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి 3000 రూపాయల పింఛన్ ఇస్తానని అబద్ధపు హామీలు ఇచ్చి ఓట్లు వేయించుకున్నారని, అయితే ఐదు సంవత్సరాలలో సంవత్సరానికి కొంత కొంత పెంచుకుంటూ వచ్చి ఐదేళ్లకు కేవలం వెయ్యి రూపాయలు మాత్రమే పెంచారని విమర్శించారు. అదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని తెలుగుదేశం ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుందని సురేష్ రెడ్డి స్పష్టం చేశారు. 2014లో 200 రూపాయల పింఛన్‌ను 2000 రూపాయలకు పెంచిన ఘనత చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. ప్రస్తుతం 2024లో ఒకేసారి మూడు వేల పింఛన్‌ను 4000 రూపాయలకు పెంచి, పేదల పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకున్నారని ఆయన తెలియజేశారు.అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ, కులం, మతం, పార్టీల బేధం లేకుండా అందరికీ సంక్షేమ పథకాలు అందేలా తెలుగుదేశం ప్రభుత్వం కృషి చేస్తోందని సురేష్ రెడ్డి ఉద్ఘాటించారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని, వృద్ధులకు, నిస్సహాయులకు ఆత్మగౌరవాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంచే ఒక అండ అని ఆయన పేర్కొన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని నాయకులు తెలిపారు.

# బాల మరియు కౌమార కార్మిక వ్యవస్థ నిషేధ పగడ్బందీ గా అమలు కు చర్యలు:జిల్లా కలెక్టర్

### బాల కార్మికుల గురించి ఫిర్యాదు కై చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ :1098ను సంప్రదించవచ్చు.

చిత్తూరు, స్వర్ణసాగరం,మే 3



బాల మరియు కౌమార కార్మిక వ్యవస్థ (నిషేధ మరియు నియంత్రణ) చట్టం – 1986, (సవరణ చట్టం 2016 ) ను పగడ్బందీ గా అమలు కు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరం నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షత న బాల మరియు కౌమార కార్మిక వ్యవస్థ నిషేధ మరియు నియంత్రణ చట్టం–(1986 సవరణ చట్టం –2016) సమర్థవంతంగా అమలు కు సంబంధించి సంబంధిత శాఖల అధికారులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సమావేశం కార్మిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాల మరియు కౌమార కార్మిక వ్యవస్థ చట్టం– 1986 (సవరణ చట్టం 2016) మేరకు సెక్షన్ 3 కింద ఏ వృత్తి లో అయినా మరియు ఏ ప్రక్రియలో అయినా 14 సంవత్సరాల లోపు బాలబాలికలచే పని చేయించుకోవడం లేదా పనిలోకి అనుమతించడం పూర్తిగా నిషేధం అన్నారు. సెక్షన్ 3 ఎ కింద 14 సంవత్సరాల వయసు నిండిన 18 సంవత్సరాల వయస్సు పూర్తి కాని కౌమార వయస్సు లో ఉన్న వారి చేత నిర్దేశిత ఏ మరియు బి షెడ్యూల్లో పేర్కొన్న నిషేధిత ప్రమాదకర వృత్తులు మరియు ప్రక్రియలో పని చేయించుకోవడం లేక పని లోకి అనుమతించడం పూర్తి గా నిషేధించడం అయిన దని,ఈ సెక్షన్ల లను ఉల్లంఘించిన వారికి ఆరు నెలల నుండి రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష మరియు 20 వేల నుండి 50 వేల వరకు జరిమానా విధించబడుతుందని లేదా శిక్ష మరియు జరిమానా రెండు కూడా విధించ బడతాయని చట్టంలో పేర్కొనడంజరిగిందనన్నారు. బాల కార్మికుల గురించి ఏదైనా ఫిర్యాదుకై చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 ని సంప్రదించవచ్చునన్నారు.ఈ చట్టాన్ని సమర్థవంతం గా అమలు చేయడంలో డివిజన్ స్థాయి లో పోలీసు, మరియు రెవిన్యూ శాఖలను సమన్వయం చేసుకొని కార్మిక వ్యవస్థ ముందుకు వెళ్లడం ద్వారాసత్ఫలితాలు ఉంటాయని తెలిపారు.కార్మిక శాఖ మండల స్థాయిలో పోలీసు, రెవెన్యూ సంబంధిత శాఖలను సమన్వయం చేసుకొని తనిఖీలు నిర్వహణ చేపట్టడం ద్వారా ఇటుక బట్టీలు, మైనింగ్ పరిశ్రమల వద్ద ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీల వద్ద, డైరీ పరిశ్రమలలో ఉన్న బాల కార్మికులను గుర్తించేందుకు అవకాశాలు ఉంటాయ న్నారు. ఈ దిశగా పనిచేయాలన్నారు.బడి బయటి పిల్లలను గుర్తించడం తో పాటు వారిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడమే కాకుండా క్రమం తప్పకుండా పాఠశాలలకు వచ్చేలా చొరవ విద్యా శాఖ అధికారులు చొరవ చూపాలన్నారు.ఈ సమావేశం లో భాగంగా కార్మిక శాఖ చే బాల కార్మిక వ్యవస్థ నిషేధ చట్టం నకు సంబంధించిన మరియు బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని నకు సంబంధించిన అవగాహన గోడ పత్రికలను జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు ఆవిష్కరించారు.ఈ సమావేశంలో జిల్లా కార్మిక శాఖ అధికారి ఓంకార్, సమగ్ర శిక్ష ఏపిసి వెంకటరమణ సాంఘిక సంక్షేమ శాఖ అధికారి చెన్నయ్య, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి వెంకటేశ్వరి,రియల్ ఎడ్యుకేషన్ మరియు లిటరసీ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు రామారావు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ నాయకుడు రవిచంద్ర కుమార్తె మృతి బాధాకరం



గాలి మురళి నాయుడు.

స్వర్ణ సాగరం– శ్రీకాళహస్తి

తొట్టంబేడు మండలంలోని కొణతనేరి పంచాయతీ గురప్పనాయుడు కండ్రిగ దళిత వాడకు చెందిన రవిచంద్ర కుమార్తె మృతి బాధాకరమని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాలి మురళీ నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. రవిచంద్ర కుమార్తె పుట్టుకతో వికలాంగురాలుగా ఉండడంతో మధ్యలో ఫిట్స్ వ్యాధి సోకడంతో గత కొద్ది సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందింది.

విషయం తెలుసుకున్న గాలి మురళి నాయుడు,మాజీ మండల పార్టీ అధ్యక్షులు గోగినేని భాస్కర్ నాయుడు భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి , రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు లు చరవాణి ద్వారా వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ మనోధైర్యంతో ముందుకు సాగాలని కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. కార్యక్రమంలో,సీనియర్ నాయకులు కుప్పయ్య,కిలారి వివేక్ చౌదరి బాబు, జనార్ధన , సుబ్రహ్మణ్యం తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

# పెన్షన్లను సద్వినియోగం చేసుకోవాలి



ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

కనిగిరి స్వర్ణ సాగరం మే 31

ఎన్టీఆర్ భరోసా సామాజిక పెంక్షన్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. శనివారం కనిగిరి మండలం చీర్లదిన్నె గ్రామంలో పెన్షన్లను ఇంటింటికి వెళ్లి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహరెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాటకు కట్టుబడి పెన్షన్లు పెంచి ఇవ్వడంతో అవ్వ తాతల కళ్ళల్లో ఆనందం కనిపిస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వాధికారులు సచివాలయ ఉద్యోగులు స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



డి.ఎస్.పి సాయి ఈశ్వర్ యశ్వంత్

కనిగిరి స్వర్ణ సాగరం మే 31

ప్రజలు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కనిగిరి డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ హెచ్చరించారు.క్రొత్త వారు ఇంటికి వస్తే జాగ్రత్త వహించాలని అనవసరంగా లోపలికి రానివ్వరాదని అన్నారు.అవసరానికి మించి బంగారం ఇంట్లో ఉంచుకోవద్దని,బ్యాంక్ లాకర్లలో భద్రంగా ఉంచుకోవాలన్నారు.ఇంటికి ధృడమైన తాళాలు, గ్రిల్స్ ఇంటి ముందు,గేటు దగ్గర సీసీ కెమెరాలు, అలారం వ్యవస్థలు అమర్చుకోవాలి.పరిచయం లేని వ్యక్తులు అనుమాస్పదంగా సంచరిస్తే వెంటనే 100/112 నంబరుకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

# మౌలిక వసతులకు ప్రాధాన్యత ఇవ్వాలి

ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

కనిగిరి స్వర్ణ సాగరం మే 31



వర్షాకాలం ప్రారంభానికి ముందే గ్రామాల్లో రోడ్లు వీధి దీపాలు వంటి మౌలిక వసతులకు ప్రాధాన్యత ఇవ్వాలని శనివారం ఒంగోలులో జరిగిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డి కోరారు.కనిగిరి నియోజక వర్గానికి ప్రత్యేక నిధులు కేటాయించి విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే జడ్పీ హైస్కూల్లో మౌలిక వసతులు కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# “వెన్నుపోటు పోరుబాట” కార్యక్రమాన్ని విజయవంతం చేయండి..?

## –వైయస్సార్ సిపి యువనేత శ్యామ్ పిలుపు

శ్రీరంగరాజపురం :స్వర్ణ సాగరం: (మే 31)



టిడిపి గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను మరిచి.. సంవత్సర పాలన కాలంలో ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేయక ప్రజలకు వెన్నుపోటు పొడిచారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు చేపట్టదలిచిన” వెన్నుపోటు పోరుబాట” కార్యక్రమాన్ని నియోజకవర్గ వైఎస్ఆర్సిపి పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని నియోజకవర్గ యువ నేత. శ్యామ్ కోరారు. ఈ సందర్భంగా ఆయన శనివారం వెన్నుపోటు పోరుభాట కార్యక్రమం పై విలేకరుల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీ అధికారంలో ఉండి, గత ఐదేళ్ల పాలనలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తనదైన శైలిలో పథకాలు అమలు చేయటమే కాకుండా ,రైతుల పక్షపాతిగా, తల్లలు దీవెన నుంచే కాకుండా, యువత ,యువకుల నుంచి శ్రేయోభిలాషిగా మనల్ని పొంది, ఘన కీర్తి గాంచన మన నేత, వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. ఇలా ఐదేళ్ల పాలనలో ప్రతి వర్గం ఆయనకు బ్రహ్మార థం పట్టారన్నారు. కూ టమి ప్రభుత్వం 43% ఓట్ సేరు సాధిస్తే, ఒకే ఒక్క పార్టీ వైఎస్ఆర్సిపి అంతకుమించి ఓట్లు సాధించిందన్నారు. ఇక్కడ వివిఎం ద్వారా పోల్ మేనేజ్మెంట్ జరిగిందన్నారు. అంతేగాని ఎక్కడా ప్రజావ్యతిరేకత కనబడలేదని, దీనికి వైఎస్ఆర్సిపి పార్టీకి వచ్చిన పోలింగ్ శాతమే నిదర్శనమన్నారు. ప్రస్తుతం మాజీ ముఖ్యమంత్రి ఏ కార్యక్రమానికి వెళ్లినా జనతాకిడి వేలల నుంచి లక్షల వరకు తనంతట తానుగా వస్తున్నారని తెలిపారు. ఇలాంటి సందర్భంలో తెలుగుదేశం పార్టీ గత ఏడాది పాలనలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మరిచి... వెన్నుపోటు పొడిచిందన్నారు. ఇప్పుడు ఏ వర్గాన్ని ప్రశ్నించిన ప్రజా వ్యతిరేకత స్పష్టంగా కనబడుతుందన్నారు. ఇలాంటి సందర్భంలో ప్రతి వైఎస్ఆర్సిపి నేత అభిమాని వెన్ను పోటు పోరుబడ్డ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ నాల్గవ తేదీ ఉదయం ,ఎస్ఆర్ పురం మండలం ,కొత్తపల్లి మిట్ట క్రాస్ నుంచి నియోజకవర్గ కేంద్రమైన గంగాధర్ నెల్లూరు వరకు ర్యాలీ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్చార్జ్ కృపా లక్ష్మి పాల్గొంటారని తెలిపారు. అన్ని మండలాల నుంచి ప్రతి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కొత్తపల్లి మెట్ట కేంద్రానికి తరలి రావాలని తెలిపారు.

మీ కోసం - సామాన్యుల పక్షం
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక
RNI No: APTEL/2020/1990



# పట్టణ సమస్యలు పట్టించుకోని పురపాలక అధికారులు

### వైసీపీతోనే అభివృద్ధి సాధ్యం ప్రభుత్వంపై మండిపడ్డ కో ఆప్షన్ సభ్యుడు

### పట్టణంలో పందుల సంచారం మరియు డ్రైనేజీల పారిశుధ్య లోపంతో,స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు

### మున్సిపాలిటీలో ప్రతి సమస్యను పరిష్కరిస్తాం శాసనసభ్యురాలు నెలవల విజయశ్రీ

**స్వర్ణ సాగరం,సూళ్లూరుపేట మే 31 :**

మున్సిపల్ సమావేశంమునకు హాజరైన శాసనసభ్యురాలుకు కౌన్సిలర్లు ప్ర సన్నల వర్షం కురిపించయారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం సూళ్లూ రుపేట పట్టణం అభివృద్ధి శూన్యమని కో–ఆప్షన్ సభ్యుడు కళత్తూరు సునీల్ రెడ్డి విమర్శించారు.తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పురపాలక కార్యాలయంలో శుక్రవారం నెల కొన్న మున్సిపల్ సర్వసభ్య సమావేశం పుర పాలక చైర్మన్ దబ్బల శ్రీమంత్ రెడ్డి ఆధ్వర్యంలో చోటుచేసుకుం ది.ఈ కార్యక్రమానికి శాసనసభ్యురాలు నెల వల విజయశ్రీ హాజరయ్యారు.గత పాలకులు పక్షపాతంగా వ్యవహరించడంతో పట్టణంలోనీ సూళ్లూరు ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదని కోఆప్షన్ సభ్యుడు సునీల్ రెడ్డి మండిపడ్డారు,భివృద్ధిని కళ్ళకు కట్టినట్టు లెక్కలతో చూపిస్తామని కౌన్సిలర్ మీజూరు రామకృష్ణా రెడ్డి పేర్కొన్నారు.గత ప్రభుత్వంలో అభివృద్ధి పనులను అజెం డాలో పొందుపరి చామని టెండర్లు వేసిన కాంట్రాక్టర్లు వెళ్లిపోవడంతో అభివృద్ధి పనులు ఆగిపోయాయని దీనిని అందరు గుర్తించాలని పురపాలక చైర్మన్ దబ్బల శ్రీమంత్ రెడ్డి వెల్లడించారు.మున్సిపల్ కౌన్సిల్ సమావేశాలు మరో ఐదు నెలలు మాత్రమే ఉందని ఇప్పటికీ కొన్ని వార్డులు అభివృద్ధి నోచుకోలేదని కొందరు కౌన్సిలర్లు తమ ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రజలు ఎదుర్కొంటున్న సిసి రోడ్లు, దోమల బెడద,పందుల సంచారం,డ్రై నేజీలు పొంగిపొర్లుతుండడంతో,పట్టణంలో పారిశుద్ధ్య లోపంతో పట్టణవాసులు విష జ్వరాల బారిన పడుతున్నారని, కౌన్సిల్ సమావేశాలు పూర్తయ్యేలోపు అభివృద్ధి చేసి ప్రజలు మన్ననలు పొందాలని విజ్ఞప్తి.ముఖ్యంగా పట్టణంలో పలుచోట్ల వీధి దీపాలు వెలగడం లేదని,మురికి కాలువలు,పందుల సంచారం,పలుచోట్ల అధికమైంది .పాలవలి వారి వీధి,షార్ బస్టాండ్ సెంటర్,స్వాతంత్రపురం,సూళ్లూరు వంటి ప్రాంతాల్లో పారిశుద్ధ్యం పూర్తిగా శూన్యమని కౌన్సి లర్లు తమ సమస్యలను కమిషనర్ చిన్నయ్యకు విన్నవి ంచుకున్నారుపతి వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల వివరా లను అడిగి తెలుసుకోవడం జరిగిందని త్వర లోనే ప్రతి వార్డులో అభివృద్ధి పనులు చేపడతామని సమావేశానికి హాజరైన శాసనసభ్యురాలు నెలవల విజయశ్రీ పేర్కొన్నారు.ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి పట్టణ సమస్యలను తీసుకువెళ్లి చర్చించడం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం రెండు కోట్ల రూపాయలు అభివృద్ధి పనుల కొరకు మంజూరు చేయడం జరిగిందని త్వరలోనే పనులు మొదలు పెడతామని శాసనసభ్యురాలు నెల్లవల విజయశ్రీ తెలిప్యారు.ప్రస్తుత కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్లు తెలిపిన సమస్యలు అన్నిటినీ నమోదు చేసుకొని ప్రధాన సమస్యలు త్వరితగతిగా పరిష్కరించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని శాసనసభ్యురాలు నెలవల విజయశ్రీ ప్రసంగించారు.మున్సిపల్ వైస్ చైర్మన్ లు,కో–ఆప్షన్ సభ్యులు,కౌన్సిలర్లు,కమిషనర్ కె.చిన్నయ్య, సంబంధిత పాల్గొన్నారు.



# ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజా దర్బార్





**మచిలీపట్నం, 31 మే 2025**

ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శనివారం ఉదయం రాష్ట్ర మంత్రివర్యులు నగరంలోని వారి కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. మంత్రి ప్రజల సమస్యలను ఎంతో ఓపికగా ఆలకించి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని వారికి హామీ ఇచ్చారు.

అనంతరం మంత్రివర్యులు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారం కావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు.

ప్రతి శుక్రవారం శాసనసభ్యులు ప్రజలకు అందుబాటులో ఉండి వారి నియోజకవర్గంలో ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజా సమస్యలు తీర్చాలని సూచించారన్నారు.ఇందులో భాగంగానే శనివారం ప్రజా దర్బార్ నిర్వహించామని ఇప్పటిదాకా 100 అర్జీలు వచ్చాయని వాటన్నిటిని పరిష్కరించాలని కోరుతూ సంబంధిత అధికారులకు వాటిని పంపిస్తున్నామన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా పనిచేస్తున్నామన్నారు. అర్జీలలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ప్రధాన సమస్యలైన రెవెన్యూ, భూమి,ఇళ్ల స్థలాలు, డ్రైనేజీ, గుంతల రహదారులు వంటి ప్రధాన సమస్యలు ఉన్నాయన్నారు.వచ్చే జూన్ నెల 12 వ తేదీన కొత్తగా 95 వేల మందికి పింఛన్లు ఇవ్వబోతున్నామన్నారు.రేషన్ కార్డులు కూడా సరిచేసి కొత్తవి ఇవ్వడం జరుగుతుందన్నారు నిత్యావసర సరుకులు ఎండీయూ వాహనాల ద్వారా సరిగా పంపిణీ కాకపోవడంతో వాటిని నిలుపుదల చేసి వచ్చే జూన్ నెల 1 వ తేదీ నుండి పూర్వ పద్ధతిలోనే చౌక దుకాణాల ద్వారా ఆ సరుకులను పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రజలు వారికి వీలైన సమయంలో చౌక దుకాణాలకు వెళ్లి కావలసిన సరుకులు తెచ్చుకునే సౌలభ్యం ఉందన్నారు.పేదలకు కళ్ళు దెబ్బ తినకుండా ఉండాలనే ఉద్దేశంతో తొలిదశలో దీపం–1 పథకం కింద కోటి గ్యాస్ సిలిండర్లను సరఫరా చేయడం జరిగిందన్నారు. దీపం 2 పథకం కింద ప్రస్తుతం ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇస్తున్నామన్నారు.

వచ్చే జూన్ మాసంలో పాఠశాలలు తెరిచే సమయానికి తల్లికి వందనం పథకం కింద విద్యార్థుల చదువు కోసం 15 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తున్నామన్నారు.అలాగే పట్టెడన్నం పెడుతున్న రైతన్నలను ఆదుకోవాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 6000 రూపాయలకు మరో 14 వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం జోడించి మొత్తం 20 వేల రూపాయలను అన్నదాత సుఖీభవ పథకం కింద 3 విడతల్లో ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు.

ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం కింద 78 వేల రూపాయల వరకు రాయితీ ఉంటుందని, ఎస్సీలు ఎస్టీలకు ఉచితంగా, బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం మరో 20000 రూపాయలు కలిపి మొత్తం 98 వేల రూపాయలు రాయితీ ఇస్తుందన్నారు. నియోజకవర్గానికి 10,000 కనెక్షన్లు ఇస్తున్నామని ఇంకా అవసరమైతే అదనంగా కనెక్షన్లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మిగులు విద్యుత్ ఉత్పత్తి అయితే గ్రిడ్డుకు వెళ్తుందని తద్వారా వినియోగదారులకు అదనపు ఆదాయం కూడా వస్తుందన్నారు.ఎన్టీఆర్ ఆరోగ్య సేవలు కింద పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నామని నియోజకవర్గంలో 1.90 కోట్ల రూపాయలు పరిహారం మంజూరు అయిందన్నారు

రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలందరూ సహకారం అందించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని మంత్రి కోరారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దేవరపల్లి అనిత, మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచే దుర్గ ప్రసాద్ , స్థానిక ప్రముఖ నాయకులు గొర్రెపాటి గోపీచంద్, మోటమర్రి బాబా ప్రసాద్, ఎల్ వెంకటస్వామి బచ్చుల అనిల్ కుమార్ తదితర అనధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా సీనియర్ అసిస్టెంట్ మహమ్మద్ తబ్రే ఆలం పదవి విరమణ కార్యక్రమం

**జగ్గయ్యపేట,, 31 మే 2025 :**



జగ్గయ్యపేట పట్టణం ప్రాంతీయ రవాణా యూనిట్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న మహమ్మద్ తబ్రే ఆలం పదవీ విరమణ అయ్యారు.ఈ కార్యక్రమాని యస్.జి.యస్ కాలేజీలో జగ్గయ్యపేట ఆర్.టి.ఎ యూనిట్ ఆఫీస్ అధికారి యం.వి.యస్ రాజు,కె జయచంద్ర మరియు సిబ్బంది ఘనంగా నిర్వహించడం జరిగింది.35 సంవత్సరాల పాటు రోడ్డు రవాణా శాఖలో వివిధ పదవులను అలంకరించి,ప్రభుత్వ సేవలను ప్రజలకు అందించడం జరిగింది.తను పదవీ కాలంలో ఆ శాఖలోని అధికారుల నుండి ప్రసంశలను,మన్ననలను అందుకోవడం జరిగింది.ఈ పదవీ విరమణ కార్యక్రమానికి జాయింట్ ట్రాన్స్ పోర్ట్ కమీషనర్ ఎ మోహన్ ప్రత్యేక అతిథిగా పాల్గొన్ని పదవీ విరమణ చేసిన మహమ్మద్ తబ్రే ఆలం డిపార్ట్మెంట్ కి చేసిన కృషి గురించి కొనియాడారు.అనంతరం ఆయనకు శాలువాను కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో నందిగామ ఆర్.టి.ఓ పద్మావతి,నందిగామ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ పూర్ణిమ,స్థానిక డ్రైవింగ్ స్కూల్,పలువురు మోటరు వెహికిల్ నిర్వాహకులు ఆయనకు ఘనంగా సన్మానించి,పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేసారు.

# పెన్షన్ పంపిణీ కార్యక్రమం

**విజయవాడ,, 31 మే 2025 :**

విజయవాడ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు గద్దె రామమోహన్ ఆదేశాల మేరకు. ఈరోజు తేదీ 31–05–2025 శనివారం ఉదయం 06:30 గంటలకు రాణి గారి తోట 17వ డివిజన్ తెలుగుదేశం పార్టీ పోలింగ్ బూత్ లు నాయకులు కార్యకర్తలు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది...అన్న నందమూరి తారకరామారావు ఆంధ్రప్రదేశ్ లో వికలాంగులు. వితంతువులు. వృద్ధులుకి. పెన్షన్ విధానానికి శ్రీకారం చుట్టారు మొట్టమొదట 35 రూపాయలు నుండి 75 రూపాయలకి పెంచినారు అన్న నందమూరి తారక రామారావు . 1995 2004 మధ్యకాలంలో విజినరీ లీడర్ నారా చంద్రబాబు నాయుడు 200 రూపాయలు చేశారు. ఆ తర్వాత ప్రభుత్వం 2014 తర్వాత 500 రూపాయలు నుండి 2.000 రూపాయలు పెంచిన ఘనత చంద్రబాబునాయుడు అయితే 3.000 రూపాయలు 2019లో ఎన్నికల హామీ నారా చంద్రబాబునాయుడు 25 4.000 రూపాయలు వితుందోవులు. 4.000 రూపాయలు వికలాంగులు. 6000 రూపాయలు పూర్తిస్థాయి వికలాంగులు. 10 వేల రూపాయలు. మంచానికే పరిమితమైన వికలాంగులు. కిడ్నీ వ్యాధిగ్రస్తులుకి. 15 వేల రూపాయలు. కొత్తగా చేపల వేటకు వెళ్లి జాలర్లు. చేనేత కార్మికులు. ట్రెండ్ జెండర్లుకు ఈ వర్గాలకి పెన్షన్ అందిస్తానని హామీ ఇచ్చిన మహానుభావుడు నారా చంద్రబాబు నాయుడు వారికి ప్రజల పట్ల ఉన్నటువంటి గౌరవం ఒక ఉదాహరణ చంద్రబాబునాయుడు సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళు అయితే సంపద సృష్టించటం చంద్రబాబు నాయుడుయువ నాయకులు ముని కృష్ణ. 17వ డివిజన్ టిడిపి కార్యనిర్వాహణ కార్యదర్శి వేల్పుల శౌరి. 17వ డివిజన్ టిడిపి ప్రధాన కార్యదర్శి మొకర అదిబాబు. 17వ డివిజన్ టిడిపి మహిళ అధ్యక్షురాలు మల్లెల కుమారి. 17వ డివిజన్ టిడిపి మైనార్టీ సెల్ షేక్ మదర్. సీనియర్ టిడిపి నాయకులు మూల వెంకటేశ్వరరావు(కొండ). మొకర అప్పలనాయుడు. బోని తమ్మినాయుడు. కందుబొతు వెంకన్న. తదితరులు పాల్గొన్నారు

# శ్రీ గోపాలకృష్ణయ్య స్కూల్లో తల్లిదండ్రుల సమావేశం

**బుచ్చిరెడ్డిపాలెం స్వర్ణ సాగరం మే 31**




బుచ్చిరెడ్డిపాలెం శ్రీ గోపాలకృష్ణయ్య స్కూల్ లో శనివారంపాఠశాలలో చేరే కొత్త విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో కరస్పాండెంట్ నేలనూతల శ్రీధర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ బిడ్డలను ఒక పాఠశాలలో చేరేటప్పుడు ఆ పాఠశాల గురించి బోధనలు వసతులు గురించి తెలుసుకోవాలని అందుకోసం విద్యాసదస్సునిర్వహిస్తున్నట్లు తెలిపారు.తమ పాఠశాల లో పైన తెలిపిన అన్ని సదుపాయాలు ఉన్నట్లు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదివి ఇంటర్మీడియట్ లో అత్యున్నత మార్కులు సాధించిన పి త్రిష మరియు ఎం ఎం ఎస్ జాతీయ మెరిట్ స్కాలర్షిప్ పోటీల్లో విజయం సాధించిన ఇద్దరు విద్యార్థులను సన్మానించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సురేఖతల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు

# ఎస్సీ/ఎస్టీ మరియు పోక్సో కేసు నిందితుడు అరెస్టు

**రేణిగుంట స్వర్ణ సాగరం మే 31**

రేణిగుంట మండలంలోని చెంగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన దళిత మహిళ శుక్రవారం నాడు తన కూతురికి జరిగిన అన్యాయానికి సంబంధించి న్యాయం కోరుతూ రేణిగుంట పట్టణ పోలీస్ స్టేషన్ కి ఆశ్రయించింది. బాధితురాలు తల్లి పోలీసు వారికి తెలిపిన వివరాల ప్రకారం తన కుమార్తె 10–05–2025 వ తేదీన కరకంబాడి గ్రామం దగ్గర గల అభిరుచి హోటల్ నందు ఒంటరిగా ఉన్న సమయంలో ముద్దాయి అయిన ప్రసన్నకుమార్ అనే వ్యక్తి అనుచితంగా ప్రవర్తించనందున బాధితురాలకు న్యాయం కోరుతూ రేణిగుంట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు కొరకు ఆశ్రయించగా రేణిగుంట పోలీస్ ఇన్స్పెక్టర్ జయచంద్ర ముద్దాయి ప్రసన్న కుమార్ పై ఎస్సీ/ఎస్టీ మరియు పోక్సో కేసు నమోదు చేసారు. సదరు కేసులో ముద్దాయి ఏ ప్రసన్నకుమార్ వయస్సు 38 సంవత్సరాల, తండ్రి పేరు లేటు ఏ చంగయ్య, డోర్ నెంబర్8–148/బీ, భజన గుడి వీధి కరకంబాడి గ్రామం రేణిగుంట మండలం తిరుపతి జిల్లా వాసిని నేడు 31–05–2025 వ తేదీన సమయం 2:30 గంటలకు కరకంబాడి రైల్వే గేటు దగ్గర గల ఆటో స్టాండ్ వద్ద రేణిగుంట డీఎస్పీ శ్రీనివాసరావు అరెస్టు చేసి రిమాండ్ కి తరలించారు. పోక్సో షోకేస్ లో ముద్దాయి ప్రసన్నకుమార్ ని కేసు కట్టిన 24 గంటల్లోపే అరెస్టు చేసి రిమాండ్ తరలించుటకు సహాయపడిన రేణిగుంట పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జయచంద్ర, సబ్ ఇన్స్పెక్టర్ అరుణ్ కుమార్ రెడ్డి మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది ని అధికారులు అభినందించారు.

# తొట్టం బేడు మండల వైయస్సార్ పార్టీ కమిటీ సభ్యులను సన్మానించిన మధుసూదన్ రెడ్డి



**స్వర్ణ సాగరం– శ్రీకాళహస్తి**

శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టం బేడు మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షులుగా డాక్టర్ కోగిల సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులుగా వినాయక రెడ్డి, గంగయ్య, సెక్రటరీ లు , పి.మనీ నాయుడు, టి.మోహన్, నాగభూషణం (చంగల్ రాయులు,) కార్యవర్గ సభ్యులు మునిరాజా రెడ్డిలను మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి వారిని ఘనంగా సన్మానించారు, ముందుగా తొట్టం బేడు నూతన మండల కార్యవర్గ కమిటీ మాజీ ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కష్టపడతామని ప్రజల్లోకి వెళ్లి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అనునిత్యం వారికోసం కష్టపడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగేంద్ర, నాయకులు పెరిమాళ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తొట్టం బేడు మండల వైసిపి పార్టీ అధ్యక్షులుగా డాక్టర్ కోగిల సుబ్రహ్మణ్యం

**స్వర్ణ సాగరం– శ్రీకాళహస్తి**



తొట్టంబేడు మండలం వైయస్సార్ సిపి నూతన అధ్యక్షులుగా మండలంలోని తాటిపర్తి పంచాయతీకి చెందిన కోగిల సుబ్రహ్మణ్యం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, మండల ఎంపీపీ ఉన్నం నిర్మల వాసుదేవ నాయుడు ఆశీస్సులతో తొట్టంబేడు మండల వైసీపీ పార్టీ అధ్యక్షులుగా నాపై ఎంతో నమ్మకం ఉంచి డాక్టర్ కోగిల సుబ్రహ్మణ్యం అనే నన్ను నియమించారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతి ఒక్క కార్యకర్తతో మమేకమై ప్రతి ఒక్కరిని కలుపుకొని పోతూ మండల ప్రజలకు ఎవరికి ఏ సమస్య వచ్చినా నా సమస్య గా భావించి ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా నా శక్తికి మించి కృషి చేస్తానని ఆయన అన్నారు. సందర్భంగా ఆయనకు మండల నాయకులు, కార్యకర్తలు,పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# ఉగ్రవాదం, మతోన్మాదం వేర్వేరు కాదు




**స్వర్ణసాగరం-శ్రీకాళహస్తి**


ఉగ్రవాదం, మతోన్మాదం వేర్వేరు కాదనీ, ఆ రెండింటితో దేశానికి ముప్పు ఉందని సీపీఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు అన్నారు. ఉగ్రవాదం, మతోన్మాదాన్ని అంతమొందించడంలో మోదీ సర్కార్ విఫలమైందని ధ్వజమెత్తారు. ఇండియా బ్లాక్, వామపక్ష పార్టీలు, క్రిస్టియన్, ముస్లిం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శనివారం పట్టణ నాలుగు మాడ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. సమైక్యతావాదులు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొని ఉగ్రవాదం, మతోన్మాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దేశ సమగ్రత, సమైక్యతను బలపరుస్తూ ఐక్యతారాగం పాడారు. ఈ సందర్భంగా వందవాసి నాగరాజు మాట్లాడుతూ ఉగ్ర మూకల ఏరివేతే లక్ష్యంగా ఆపరేషన్ సిందూర్ చేపట్టిన మోదీ సర్కార్ ట్రంప్ కు తలొగ్గి అర్ధాంతరంగా ముగించిందని మండిపడ్డారు. 140 కోట్ల భారతీయుల మనోభావాల్ని ట్రంప్ వద్ద తాకట్టు పెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వాతంత్ర్య సమరంలో బ్రిటీషర్లకు సలాం కొట్టి పారిపోయిన కాషాయి వాదులు ఉగ్ర మూకల ఏరివేతలోనూ అదే పంథా అవలంభించారని ఎద్దేవా చేశారు. దేశం కోసం పోరాడుతున్న కల్నల్ సోఫియా ఖురేషీపై సైతం కాషాయి వాదులు మత ఆరోపణలు చేయడం సిగ్గు చేటని మండిపడ్డారు. దేశ సమగ్రతను కాపాడటంలో సమైక్యతావాదులంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదర రెడ్డి, పాస్టర్ సుందర్ రాజు, పాస్టర్ ఆంబ్రోస్, పాస్టర్ కొండయ్య, పాస్టర్ భాస్కర్, లాల్ బాషా, అన్వర్ బాషా, మీర్జాన్ బాషా, మీర్జావలి, రఫీ, సీపీఎం నేతలు గంధం మణి, పెనగడం గురవయ్య, వెంకటేష్, వేణు, గురునాధం, ఈశ్వరయ్య, సంక్రాంతి వెంకటయ్య, రాజా తదితరులు పాల్గొన్నారు.

# యోగ తోనే సంపూర్ణ ఆరోగ్యం

**స్వర్ణసాగరం-శ్రీకాళహస్తి**



అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా శనివారం శ్రీకాళహస్తి డిగ్రీ కాలేజ్ గ్రౌండ్‌లో యోగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ నాగార్జున రెడ్డి, ఎస్సై పార్థసారథి , ప్రజలకు యోగా శిక్షణ క్లాసులు నిర్వహించారు. జూన్ 21వ తారీఖున జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపు కుంటూ ప్రజలు శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలని సూచించారు.



# పెళ్లి తర్వాత శోభిత మొదటి బర్త్ డే.. చైతూ ఎక్కడ సెలబ్రేట్ చేస్తున్నాడంటే..!

టాలీవుడ్ క్యూట్ కపుల్ నాగ చైతన్య,శోభిత ప్రస్తుతం విదేశాల్లో హాలీడేస్‌ను ఎంజాయ్ చేస్తున్నారు. ఇదే సమయంలో శోభిత దూళిపాళ బర్త్‌డే రావడంతో ఇంకేముంది  చైతూ ఆమె బర్త్‌డేని గ్రాండ్‌గా ప్లాన్ చేసినట్టు తెలుస్తుంది. గత ఏడాది డిసెంబర్‌లో వీరిద్దరి వివాహం కాగా, పెళ్లి తర్వాత నాగ చైతన్య, శోభిత మొదటి సారి బర్త్‌డే వేడుకలు జరుపుకుంటున్నారు. ఈ క్రమంలో నాగ చైతన్య..శోభితకి ఊహించని గిఫ్ట్ అందించాడని తెలుస్తుంది. మరోవైపు అక్కడ ఉన్న తన స్నేహితులతో కలిసి నైట్ పార్టీ కూడా జరపనున్నాడట. ఇందుకు సంబంధించిన వార్త వైరల్ అయింది. ఇక సోషల్ మీడియాలో అంత యాక్టివ్‌గా ఉండని నాగ చైతన్య తన భార్య బర్త్‌డేకి మాత్రం అదిరిపోయే పోస్ట్ పెట్టాడు. శోభితతో కలిసి ఉన్న ఫోటోను షేర్ చేస్తూ.. హ్యాపీ బర్త్ డే మై లేడీ అని పోస్ట్ చేశాడు. ఆ ఫోటోలో నాగ చైతన్య హ్యాండ్సమ్ లుక్‌తో కనిపిస్తున్నాడు. ఈ పిక్ నాగ చైతన్య సెల్ఫీ తీయగా, శోభిత ఆయన భుజం పై తల పెట్టుకుని ఉంది. ప్రస్తుతం ఈ సెల్ఫీని మోస్ట్ రొమాంటిక్ సెల్ఫీ అంటూ అభిమానులు సోషల్ మీడియాలో కామెంట్ చేస్తున్నారు. ఇక శోభిత బర్త్ డే అని తెలిసి అక్కినేని అభిమానులు, పలువురు సినీ ప్రముఖులు కూడా శోభితకి పుట్టిన రోజు విషెస్ చెబుతున్నారు. గతంలో శోభిత పలు సినిమాలు, వెబ్ సిరీస్‌లు చేసి అదరగొట్టింది. అయితే పెళ్లి తర్వాత కాస్త స్లో అయింది. ఇక శోభిత వచ్చిన వేళా విశేషం ఏంటో కాని నాగ చైతన్య తండేల్ రూపంలో పెద్ద హిట్ కొట్టాడు. ఈ చిత్రం చైతన్య కెరియర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. కాగా, సమంతతో విడిపోయిన తర్వాత కొన్నాళ్ల వరకు నాగ చైతన్య సోలోగానే జీవితాన్ని గడిపాడు. అయితే ఆ సమయంలోనే శోభితతో పరిచయం ఏర్పడింది. నాగ చైతన్య తనను ఫాలో అవుతున్నాడు అని తెలిసి ఆశ్చర్యపోయిన శోభిత తిరిగి ఫాలో అవ్వడం మొదలు పెట్టింది. ఇద్దరి మధ్య చాటింగ్ మొదలై, ఆ తర్వాత మీటింగ్స్ వరకు వెళ్లింది.ఒకరి భావాలు ఒకరికి నచ్చడంతో పెళ్లి చేసుకోవాలని డిసైడ్ అయి డిసెంబర్ 4న వివాహం చేసుకున్నారు.

# అఖిల్ అక్కినేని పెళ్లి.. సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానాన్ని అందించిన నాగార్జున దంపతులు



టాలీవుడ్ స్టార్ ఫ్యామిలీలలో ఒకటైన అక్కినేని ఇంటా మరోసారి పెళ్లిబాజాలు మోగనున్నాయి. గతేడాది నాగార్జున పెద్ద కొడుకు నటుడు నాగచైతన్య %-% శోభితా పెళ్లి జరుగగా.. తాజాగా అతడి చిన్న కొడుకు అఖిల్ కూడా పెళ్లి చేసుకోబోతున్నాడు. ప్రముఖ వ్యాపారవేత్త జుల్ఫీ రవ్డ్జీ కుమార్తె జైనబ్‌తో అఖిల్ నిశ్చితార్థం చేసుకున్న విషయం తెలిసిందే. గత ఏడాది నవంబర్ 26న వీరి నిశ్చితార్థం జరగగా.. జూన్ 6న పెళ్లి చేసుకోబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇదిలావుంటే తాజాగా అఖిల్ వెడ్డింగ్ కార్డుని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేశాడు నాగార్జున. శనివారం ఉదయం ముఖ్యమంత్రి నివాసానికి వెళ్లిన నాగార్జున, అమల దంపతులు సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం అఖిల్ వివాహ శుభలేఖను ఆయనకు అందించారు. ఈ సందర్భంగా నాగార్జున దంపతులు సీఎం రేవంత్ రెడ్డితో కాసేపు ముచ్చటించారు. అఖిల్ వివాహ ఏర్పాట్లు, సినీ విశేషాలపై సంభాషించినట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాగార్జున దంపతులను ఆప్యాయంగా పలకరించి, అఖిల్‌కు పెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ఈ భేటీ సినీ, రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. కాగా ఇందుకు సంబంధించిన ఫొటోలు వైరల్‌గా మారాయి. అక్కినేని కుటుంబం నుండి సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టిన అఖిల్ 'సిసింద్రీ' (1994) చిత్రంతో బాలనటుడిగా వెండితెరపై కనిపించారు. ఆ తర్వాత 'అఖిల్' (2015) సినిమాతో హీరోగా ఎంట్రీ ఇచ్చాడు. ఆ తర్వాత హలో, మిస్టర్ మజ్ను, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్, ఏజెంట్ వంటి చిత్రాల్లో నటించిన కూడా ఇప్పటివరకు కెరీర్‌లో ఒక్క హిట్టు కూడా నమోదు చేయలేదు ఈ కుర్ర హీరో. ప్రస్తుతం అఖిల్ 'లెనిన్' అనే చిత్రంలో నటిస్తున్నారు. ఈ సినిమాకు కిశోర్ అబ్బూరు దర్శకత్వం వహిస్తుండగా, శ్రీలీల కథానాయికగా నటిస్తోంది.





# కాంపాక్ట్ బడ్జెట్‌లో పర్ఫెక్ట్‌గా చేసిన చిత్రమే 'స్కై': సినిమాటోగ్రాఫర్ రసూల్

మురళీ కృష్ణంరాజు, శృతి శెట్టి జంటగా నటిస్తున్న సినిమా "స్కై". ఈ చిత్రాన్ని వాలోర్ ఎంటర్ టైన్ మెంట్ స్టూడియోస్ బ్యానర్ లో నాగి రెడ్డి గుంటక, పృథ్వీ పెరిచెర్ల, శ్రీ లక్ష్మీ గుంటక, మురళీ కృష్ణంరాజు నిర్మిస్తున్నారు. పృథ్వీ పెరిచెర్ల దర్శకత్వం వహిస్తున్నారు. త్వరలో విడుదలకు సిద్ధమవుతున్న "స్కై" సినిమా నుంచి 'జర్నీ ఆఫ్ ఎమోషనల్ స్కై టీజర్' లాంఛ్ చేశారు. హైదరాబాద్ లో జరిగిన ఈ కార్యక్రమంలో మూవీ టీమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హీరోయిన్ శృతి శెట్టి మాట్లాడుతూ – "స్కై" సినిమాలో నటించే అవకాశం రావడం సంతోషంగా ఉంది. ఈ అవకాశం కల్పించిన దర్శక నిర్మాతలకు థ్యాంక్స్. మా టీమ్ అంతా మనసు పెట్టి ఈ మూవీకి వర్క్ చేశాం. వీలైనంత త్వరగా "స్కై" సినిమాను మీ ముందుకు తీసుకురావాలని ఎగ్జైటింగ్ గా ఉన్నాం. మా సినిమా ప్రతి ఒక్క ఆడియెన్ కు నచ్చుతుంది. అన్నారు. హీరో, నిర్మాత మురళీ కృష్ణంరాజు మాట్లాడుతూ – నన్ను నేను హీరోగా కంటే ఒక నటుడిగా భావిస్తా. ఈ సినిమాలో ప్రతిభ గల టీమ్ తో వర్క్ చేయడం హ్యాపీగా ఉంది. రీసెంట్ గా మా మూవీ స్క్రీనింగ్ చేసినప్పుడు నా క్యారెక్టర్ ను మర్చిపోయి సినిమాను ఎంజాయ్ చేశా. నేను ఎలా నటించాను అని మా టీమ్ మెంబర్స్ ను అడిగితే ఎంకరేజింగ్ గా చెప్పారు. మా టీమ్ లో రసూల్ గారి లాంటి చాలా ఎక్స్‌పీరియన్స్ టెక్నీషియన్ ఉండటం ఎంతో కాన్ఫిడెన్స్ ఇచ్చింది. త్వరలోనే "స్కై" మూవీతో మీ ముందుకు వచ్చేందుకు ప్లాన్ చేస్తున్నాం. అన్నారు. సినిమాటోగ్రాఫర్ రసూల్ ఎల్లోర్ మాట్లాడుతూ – ఒక కాంపాక్ట్ బడ్జెట్ లో పర్ఫెక్ట్ గా ఒక మూవీ చేస్తే ఎలా ఉంటుంది అనేందుకు మా  "స్కై" సినిమా ఎగ్జాంపుల్. ఛాలెంజింగ్ గా తీసుకుని ఈ సినిమాకు ప్రతి ఒక్కరం పనిచేశాం. ఆ ప్రయత్నంలో సక్సెస్ అయ్యామని నమ్ముతున్నాం. డైరెక్టర్ పృథ్వీ పొయెటిక్ కథతో చాలా ప్యాషనేట్ గా ఈ మూవీని రూపొందించారు. మీ అందరికీ  ఈ సినిమా నచ్చుతుందని కోరుకుంటున్నా. అన్నారు. డైరెక్టర్ పృథ్వీ పెరిచెర్ల మాట్లాడుతూ – సినిమా మేకింగ్ అంటే ఏంటో, ఏ క్రాఫ్టులు కలిసి పనిచేస్తాయో అవగాహన తెచ్చుకుంటూ ఈ చిత్రానికి సన్నాహాలు చేసుకున్నాం. డైరెక్టర్ గా నాకు ఇది డెబ్యూ మూవీ. నేను ముందు ప్రొడ్యూసర్ నాగిరెడ్డి గారిని కలిశాను.  ఆ తర్వాత రసూల్ గారిని కలిశాను. సినిమా మీద ప్యాషన్ తో మేమంతా వర్క్ చేశాం. ఇటీవల "స్కై" మూవీ షో చూసి మూవీ చాలా బాగుందని అంతా చెప్పారు. చాలా హ్యాపీగా ఫీలయ్యాం. మనకున్న బడ్జెట్ లో మంచి సినిమా చేయగలం, ఆడియెన్స్ కు ఒక సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వగలం అనే నమ్మకం కలిగింది. ఇలాంటి మంచి కథలు తెరపైకి తెచ్చే ప్రయత్నం చేస్తూనే ఉంటాం. అన్నారు.

# చిరు- అనీల్ మూవీ ఫస్ట్ షెడ్యూల్ పూర్తి.. విశ్వంభర జాడే లేదేంటి..!

మెగాస్టార్ చిరంజీవి కుర్ర హీరోలకి పోటీగా సినిమాలు చేస్తున్నారు. ఆయన నటించిన విశ్వంభర ఎప్పుడో విడుదల కావలసి ఉన్నా, వీఎఫ్ఎక్స్ వర్క్స్ వలన వాయిదా పడుతుందని అంటున్నారు. మల్లిడి వశిష్ఠ డైరెక్షన్‌లో, యూవీ క్రియేషన్స్ నిర్మాణంలో రూపొందుతున్న ఈ సోషియో-ఫాంటసీ యాక్షన్ చిత్రంలో త్రిష కథానాయికగా నటించింది. కునాల్ కపూర్, ఆషికా రంగనాథ్ కీలక పాత్రల్లో నటించారు. ఎప్పుడో ఈ చిత్రం విడుదల కావలసి ఉన్నా ఈ సినిమా టీజర్‌లో వీఎఫ్ఎక్స్ నాణ్యతపై విమర్శలు రావడంతో, చిరంజీవి కొత్త టీమ్‌ను తీసుకొచ్చి మూవీకి మెరుగులు దిద్దిస్తున్నట్టు తెలుస్తుంది. విశ్వంభర సినిమా విడుదలను సెప్టెంబర్ 2025కి వాయిదా వేసే ఆలోచనలో నిర్మాతలు ఉన్నట్టు ఇటీవల వార్తలు వచ్చాయి. కాని ఇప్పటి వరకు మూవీ జాడే లేదు. ఈ ఆలస్యం అభిమానులను నిరాశపరుస్తున్నప్పటికీ, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా సినిమాను అందించాలని చిరంజీవి భావిస్తున్నారట. ఈ సినిమా బడ్జెట్ రూ. 150 కోట్ల నుంచి రూ. 200 కోట్ల వరకు ఉంటుందని అంచనా. మరోవైపు విశ్వంభర షూటింగ్ ఎప్పుడో పూర్తి చేసిన చిరంజీవి ఇప్పుడు అనీల్ రావిపూడి దర్శకత్వంలో మూవీ చేస్తున్నాడు. ఈ మూవీ షూటింగ్ జెట్ స్పీడ్ లో దూసుకుపోతుంది. ఆల్రెడీ మొదటి షెడ్యూల్ షూటింగ్ ను కూడా ఫినిష్ చేసుకుందట ఈ మూవీ. ఈ స్పీడ్ చూస్తుంటే అనీల్ రావిపూడి అనుకున్న దాని కన్నా ముందే ప్యాకప్ చెప్పేలా ఉన్నాడుగా రెండో షెడ్యూల్ ను కూడా రెడీ చేసేస్తున్నట్టు తెలుస్తుండగా ఈ మూవీ వచ్చే ఏడాది సంక్రాంతికి బాక్సాఫీస్ దగ్గర సందడి చేసేందుకు సిద్ధమైంది.